



Truth of News

PRGI Reg No: APTEL/26/A4781

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 48 | శనివారం 26 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## బ్రహ్మోస్ మిస్సైల్స్‌తో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు

- హోంమంత్రి అమిత్ షా
- టెర్రరిస్టుల్లో ఏకే-203 రైఫిల్స్ వణుకు!
- యూపీలో మాఫియా రాజ్యానికి పూర్తిగా ముగింపు
- యూపీ డిఫెన్స్ కారిడార్‌కు భారీ పెట్టుబడులు
- మోదీ నాయకత్వంలో దేశం ఆర్థిక ప్రగతి

2లో




## రష్యా రాయబారితో రాహుల్ సమావేశం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్‌తో శుక్రవారం ఢిల్లో సమావేశమయ్యారు. సమావేశానికి సంబంధించిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రష్యా సమాఖ్య భారతదేశ రాయబారిగా డెనిస్ అలిపోవ్ ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రోటోకాల్ విభాగం కూడా ఆయనను రష్యా రాయబారిగా పేర్కొంటోంది.



ఇటీవల భారత్-రష్యా సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలు, రష్యాపై అమెరికా ఆంక్షలు, వాణిజ్యం తదితర అంశాలు అంతర్జాతీయ చర్చల్లో ప్రధానంగా నిలుస్తున్నాయి. సెప్టెంబర్ 24న అలిపోవ్

- మిగతా 2లో..



## సీఈసీ చట్ట ఉల్లంఘన

- ఏకపక్షంగా జ్ఞానేష్‌కుమార్ వ్యహారం
- తోటి కమిషనర్లకు తెలియకుండా నిర్ణయాలు
- పూర్తికమిషన్ ముసుగులో రహస్యంగా ఆదేశాలు
- సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్
- సీఈసీ జెన్‌జీతో ఓటర్ సదస్సుల వాయిదా

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ దేశంలో పెనుప్రకంపనలు సృష్టిస్తోంది. భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్(సీఈసీ) జ్ఞానేష్‌కుమార్ తీరు.. రాజకీయ తుఫాన్‌కు తెరలేపింది. తోటి ఇద్దరి కమిషనర్ల ఆమోదం లేకుండా పూర్తికమిషన్ ముసుగులో రహస్యంగా బహిరంగ ఆదేశాలు

- మిగతా 2లో..

# వరుణ బీభత్సం

- నేపాల్, సిక్కిం, ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఛతీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు
- ఉప్పొంగుతున్న నదులు
- సిక్కింలో, ఒడిశాలో విరిగిపడ్డ కొండచరియలు
- నేపాల్‌లో మళ్లీ వరద ముప్పు
- 9 రాష్ట్రాలపై అర్నబ్ ప్రభావం



గ్యాంగ్టక్/భువనేశ్వర్/లక్నో/కాఠ్మాండు/రాంచీ- సూర్య వాస్తవం

తీవ్ర అల్పపీడనం కారణంగా శుక్రవారం సిక్కిం, ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఛతీస్‌గఢ్ రాష్ట్రాల్లో వరుణుడు బీభత్సం సృష్టించాడు. అతి భారీ వర్షాలుకురుస్తున్నాయి. ఉప్పొంగుతున్న వాగులు, నదులు ఉప్పొంగుతున్నాయి. సిక్కింలో, ఒడిశాలో కొండచరియలు విరిగి రహదారులపై పడ్డాయి. రోడ్లు జలమయం అయ్యాయి. పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. పంటపొలాలు, ఇళ్లు నీటమునిగాయి. రాకపోకలు నిలిచిపోయి, జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయారు. ఆయా రాష్ట్రాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలను మూసివేశారు. ముంపు బాధితులను సహాయక కేంద్రాలకు తరలించారు. అలాగే నేపాల్‌లో మళ్లీ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరద ముప్పు పొంచి ఉందని అధికారులు అలర్ట్ అయ్యారు. దేశంలో 9 రాష్ట్రాలపై అర్నబ్ తుఫాన్ ప్రభావం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది.

ఒక రోజు క్రితం ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన ఈ తీవ్ర అల్పపీడనం ఒడిశాలోకి ప్రవేశించి, శుక్రవారం ఉదయం 8:30 గంటల వరకు 24 గంటల వ్యవధిలో భారీ నుంచి అతి భారీ వర్షాలను కురిపిం చింది. ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

- మిగతా 2లో..



## సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై క్రిమినల్ విచారణ చేపట్టాలి

- సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు
- ఓటర్ల జాబితా సవరణలో నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు
- ఇతర కమిషనర్ల ఆమోదం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు: పిటిషనర్ వాదన

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కు సంబంధించి చట్టబద్ధమైన విధులను ఉల్లంఘించారనే ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై క్రిమినల్ విచారణ జరపాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద న్యాయవాది శైలేంద్ర మని త్రిపాఠి శుక్రవారం ఈ పిటిషన్ దాఖలు చేశారు. మిగిలిన ఇద్దరు

- మిగతా 2లో..




## బాధితురాలికి రక్షణ కల్పించాలి

- ఢిల్లీ పోలీసులకు ఆదేశం!
- ఏఐతో మహిళ ఫొటో మార్ఫింగ్
- సీజేపీ నేతలకు హైకోర్టు నోటీసులు.. మెటాకు కీలక ఆదేశాలు!
- జంతర్ మంతర్ నిరసన వివాదం

2లో



## రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం ఐక్యంగా పోరాడాలి



- రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి
- రేవంత్‌కు ఆర్యదాన్ ముహమ్మద్ పురస్కారం
- ఆర్యదాన్ ముహమ్మద్ కాంగ్రెస్‌కు మహావృక్షం
- స్వేచ్ఛ, లౌకికవాదం కోసం పోరాడిన గొప్ప నాయకుడు
- కేరళ లౌకికవాద నిబద్ధత అభినందనీయం: రేవంత్ రెడ్డి

నీలంబూర్ - సూర్య వాస్తవం

రాజ్యాంగ పరిరక్షణ, లౌకికవాద స్థాపన కోసం దేశంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కేరళలోని నీలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపిక కావడం తనకెంతో గౌరవంగా ఉందని తెలిపారు. జీవితాంతం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడిన ఆర్యదాన్ ముహమ్మద్ ఒక మహావృక్షం లాంటివారని కొనియాడారు. ఆయన ఆశయాలు, స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సీఎం స్పష్టం చేశారు.

- మిగతా 2లో..

## ఈ చాన్స్ వదులుకోవద్దు..

### - ఫార్మా దిగ్గజాలకు మంత్రి నారా లోకేశ్ పిలుపు



- అహ్మదాబాద్‌లో ఫార్మా రంగ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం
- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం
- క్లస్టర్ మోడల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ ప్రత్యేకత అని స్పష్టం
- సమావేశంలో పాల్గొన్న పలు ప్రముఖ ఫార్మా కంపెనీల అధినేతలు

2లో

## ఎన్నికల సంఘంలో విభేదాలపై జగన్ ఆందోళన

- ప్రస్తుత నియామక చట్టాన్ని సవరించాలని కేంద్రానికి డిమాండ్
- ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలన్న జగన్
- ఈసీలో కమిషనర్ల అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచన
- ఏపీలో గతంలో తమ అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపణ



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# బ్రహ్మోస్ మిసైల్స్‌తో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు

**నోయిడా - సూర్య వాస్తవం**

లఖ్నవూలో తయారవుతున్న బ్రహ్మోస్ మిసైల్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు వచ్చాయని హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అమేఠీలో తయారవుతున్న ఏకే-203 రైఫిల్స్‌తో నక్సలైట్లు, టెర్రరిస్టులకు కూడా కంటిమీద కునుకులేకుండా పోయిందని చెప్పారు. గ్రేటర్ నోయిడాలోని యూపీ ట్రేడ్ షో ప్రారంభోత్సవంలో హోం మంత్రి ప్రసంగించారు. యూపీ డిఫెన్స్ కారిడార్‌లో భాగమైన ఝాన్సీ, చిత్రకూట్, లఖ్నవూ, ఆగ్రా, అలీగఢ్, కాన్పూర్‌లోకి పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ ఆర్థికంగా పురోగమిస్తోందని అన్నారు. కానీ కొందరు మాత్రం ఈ అభివృద్ధిని చూసి భరించలేకపోతున్నారని చెప్పారు. ప్రధాని మోదీ సారథ్యంలో వివిధ దేశాలతో ఎన్నో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని అన్నారు. యూపీతో పాటు యావత్ దేశంలో నూతన రక్షణ రంగ ఉత్పత్తులు తయారవుతున్నాయని చెప్పారు. 2017లో బీజేపీ అధికారంలోకి వచ్చాక యూపీలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి కూడా మెరుగైందని అన్నారు. యోగి ప్రభుత్వం మాఫియా రాజ్యానికి ముగింపు పలికిందని చెప్పారు. మోదీ సారథ్యంలో దేశంలో రాజకీయ సుస్థిరత ఉందని, ఎలాంటి అవాంతరాలు లేకుండా విధానాలు అమలవుతున్నాయని అన్నారు. యూపీలో సెప్టెంబర్ 25-29 తేదీల మధ్య జరగుతున్న ఈ ట్రేడ్ షోలో తయారీదార్లు, ఎమ్ఎస్ఎమ్ఈలు, ఎగుమతిదారులు, చేతివృత్తుల వారు, స్టార్టప్‌లు, అంతర్జాతీయ బయ్యర్లు హాజరవుతున్నారు. ఈ ట్రేడ్ షో ద్వారా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లాలని యూపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# రష్యా రాయబారితో రాహుల్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

కూడా భారత్-రష్యా సంబంధాలు, ఆంక్షలు, వాణిజ్య అంశాలపై పలు వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, రష్యా రాయబారి మధ్య జరిగిన తాజా సమావేశం రాజకీయ, దౌత్య వర్గాల్లో ఆసక్తిని కలిగించింది. అయితే ఈ భేటీలో ఏయే అంశాలపై చర్చ జరిగిందన్న దానిపై ప్రస్తుతం అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికాలేదు.

# వరుణ బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

24 ప్రాంతాల్లో 100 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. నదులు ఉప్పొంగడం, కొండచరియలు విరిగిపడటం, నీరు నిలిచిపోవడం, ఇళ్లు దెబ్బతినడం వంటి పరిస్థితులు ఉన్నాయి. సుమారు 10,000 మందిని 200 సహాయక కేంద్రాలకు తరలించారు. నబరంగ్‌పూర్, నందాహండి, కోరాపుట్ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రకృతి వైపరీత్యం దక్షిణ ఒడిశాలోని ఆరు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపింది. అలాగే భువనేశ్వర్‌తో సహా పశ్చిమ, తీర ప్రాంతాల జనజీవనాన్ని కూడా ప్రభావితం చేసింది. బాలాసోర్ జిల్లాలోని జలక, బుధబలంగ నదులు, జాజ్పూర్ జిల్లాలోని బైతరణి, కని నదులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. కంధమాల్ జిల్లాలోని కలింగ ఘాట్ వద్ద, ఖల్లికోటలోని బడా ఘాటి వద్ద, గజపతి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడటంతో ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ రైలు సేవలకు అంతరాయం కలిగింది. సిక్కింలోని గ్యాల్షింగ్ జిల్లాలో భారీ వర్షం కురిసింది.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై క్రిమినల్ విచారణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే జ్ఞానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన మార్గదర్శకాలు, చేపట్టిన సాఫ్ట్‌వేర్ మార్పులు రాజ్యాంగ విరుద్ధమని, చెల్లవని ప్రకటించాలని పిటిషన్ కోరింది. ఎస్ఐఆర్‌పై, ఫార్మ్ 6, ఓటర్ల జాబితా డేటా నిర్వహణపై ఎన్నికల ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు 14 సందర్భాల్లో అభ్యంతరం వ్యక్తం చేశారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తమకు తెలియకుండా లేదా తమ సిఫారసులకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారన్న నిర్ణయాలకు సంబంధించినవే ఈ అభ్యంతరాలని నివేదిక తెలిపింది. అధికారిక విధులను విస్మరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్ కుమార్, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీష్ గార్గ్, డైరెక్టర్ జనరల్ (ఐటీ) సీమా ఖన్నా, ఇతర బాధ్యులైన అధికారులపై 'ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950'లోని సెక్షన్ 32 కింద ఫిర్యాదులు నమోదు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఫారం 6ను అనధికారికంగా సవరించడం, ఓటర్ల జాబితా డేటాబేస్‌లను కేంద్రీకరించడం, ఇసిఐనెట్ వ్యవస్థ ద్వారా అర్హులైన ఓటర్లను పునరుద్ధరించడంలో విఫలమవడం, మరియు ఇసిఐ పేరుతో ఓటర్లను చేర్చడాన్ని సవాలు చేస్తూ పశ్చిమ బెంగాల్‌లో 16.10 లక్షల అప్పీళ్లను దాఖలు చేయడం వంటివి ఫిర్యాదు చేయబడిన చర్యలలో ఉన్నాయని పిటిషనర్ ఆరోపిస్తున్నారు. పూర్తి కమిషన్ ఆమోదం లేకుండా లేదా ఎన్నికల కమిషనర్ల మెజారిటీ అభిప్రాయానికి విరుద్ధంగా జ్ఞానేష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన, ఆమోదించిన లేదా అమలు చేసిన అన్ని నిర్ణయాలు, మార్గదర్శకాలు, ఆదేశాలు మరియు సాఫ్ట్‌వేర్ మార్పులను రాజ్యాంగ విరుద్ధమైనవిగా, అధికార పరిధిని అతిక్రమించినవిగా, ప్రారంభం నుండే చెల్లనివిగా ప్రకటించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు.

# స్టాలిన్ గారూ, ఈ కేసుపై నోరు విప్పండి

## - సీఎం విజయ్ ఆగ్రహం

**చెన్నై - సూర్య వాస్తవం**

తమిళనాడు రాజకీయాలు మరోసారి రసవత్తరంగా మారాయి. ప్రముఖ గ్రానైట్ వ్యాపారి ఆర్. వీరమణిపై నమోదైన లైంగిక వేధింపుల కేసు విషయంలో ముఖ్యమంత్రి విజయ్, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "స్టాలిన్ గారూ, ఈ ఉదంతంపై మీ మౌనాన్ని వీడండి" అంటూ డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయ్, డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "2025 అక్టోబర్‌లో, డీఎంకే హయాంలోనే ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదు అందినప్పటికీ, వారు నిందితులను రక్షించేందుకు వాస్తవాలను తారుమారు చేశారు. తగిన ఆధారాలు లేవనే సాకుతో కేసును మూసివేశారు" అని విజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో డీఎంకే, ఏఐఏడీఎంకే పరస్పరం సహకరించుకున్నాయని, అందుకే ఆ రెండు పార్టీలు నోరు మెదపడం లేదని విమర్శించారు. తన తల్లిని విమర్శించినా సహిస్తానని, కానీ తమిళనాడులోని మహిళా లోకాన్ని అవమానిస్తే ఊరుకోనని స్పష్టం చేశారు. డీఎంకే శ్రేణులు, వారి కుటుంబ సభ్యులు ఇటువంటి అనైతిక చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం ఐక్యంగా పోరాడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్యదాన్ ముహమ్మద్ గారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు కేరళ వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిని కావడం మరింత గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నేను కేరళం వచ్చిన ప్రతిసారీ ఎంతో ఆత్మీయ స్వాగతం లభించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన భారత్ జోడో యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇక్కడికి వచ్చాను. కేరళం నాకు ఎంతో ఆత్మీయమైనది. కేరళం ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉన్నందుకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఆర్యదాన్ ముహమ్మద్ గారు ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. కేరళం రాజకీయాల్లో ఆయన ఒక చాణక్యుడిలా ఉండేవారని అన్నారు. ఆర్యదాన్ ముహమ్మద్ గారు నిలంబూర్‌లోనూ, కేరళంలోనూ కాంగ్రెస్ పార్టీకి ఒక మహావృక్షంలా ఉండేవారని గుర్తుచేశారు. ఆయన తన జీవితమంతా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్యదాన్ గారి స్ఫూర్తితో మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్ గారు, కేరళం మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఈసీ చట్ట ఉల్లంఘన

(మొదటి పేజీ తరువాయి)

జారీచేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమా ర్ తీసుకున్న నిర్ణయాలు, మార్గదర్శకాలు, సాఫ్ట్‌వేర్ మార్పులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఇటువంటి చర్యలు సామూహిక నిర్ణయం తీసుకోవాలనే చట్టబద్ధమైన నిబంధనను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయవాది చంద్ ఖురేషి ద్వారా న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో, పూర్తి ఎన్నికల సంఘం ఆమోదం లేకుండా లేదా ఎన్నికల సంఘం మెజారిటీ అభిప్రాయానికి విరుద్ధంగా తీసుకున్న నిర్ణయా లను రాజ్యాంగ విరుద్ధంగా, సీఈసీ అధికార పరిధికి మించినవిగా, చెల్లనివిగా ప్రకటించాలని కోరారు. అవసరమైన ఆమోదం లేకుండా తీసుకున్న నిర్ణయాలను సవాల్ చేయడంతో పాటు, అధికార దుర్వినియోగం కింద సీఈసీ, ఇతర అధికారులపై క్రిమినల్ చర్యలు ప్రారంభించాలని కూడా పిటిషనర్ విన్నవించారు.

ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ (ఈసీ) పేరుతో తీసుకున్నట్లు ఆరోపించబడిన అనేక నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి లిఖిత పూర్వక అభ్యంతరాలు నమోదు చేశారని ఒక నివేదిక వెల్లడించిన కొద్ది రోజులకే ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం, 2023లోని నిబంధనలను, ముఖ్యంగా సెక్షన్ 18ను ఆధారంగా చేసుకున్నారు. సర్ అనేక నిర్ణయాలు, మిగిలిన ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలను లెక్కచేయకుండా సీఈసీ తీసుకున్నారని లేదా అమలు చేశారని పిటిషన్‌లో ఆరోపించారు. ఓటర్లుగా నమోదు చేసుకునే ఫారం 6లో మార్పులు చేయడం లేవనెత్తిన ప్రధాన సమస్యలలో ఒకటి. పూర్తి కమిషన్ ఏకాభిప్రా యం లేకుండా లేదా ఎన్నికల కమిషనర్ల మెజారిటీ అభిప్రాయానికి విరుద్ధంగా సీఈసీ ఆధ్వర్యంలో ప్రారంభించిన, ఆమోదించిన లేదా అమలు చేసిన అన్ని నిర్ణయా లు, మార్గదర్శకాలు, ఆదేశాలు, సాఫ్ట్వేర్ మార్పులు రాజ్యాంగ విరుద్ధమైనవన్నారు. ఈ విషయంలో మాండమస్ రిట్ లేదా మరేదైనా తగిన రిట్, ఉత్తర్వు లేదా ఆదేశం జారీ చేయాలని కోరారు.

**సీఈసీకి ఓటింగ్ లేదా వీటో పవర్ లేదు**

గోవా, పశ్చిమ బెంగాల్లలో ఓటర్ల జాబితా సవరణల నిర్వహణపై కూడా ఈ పిటిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో, న్యాయాధికారులచే పేర్లు పునరుద్ధరించబడిన ఓటర్లకు వ్యతిరేకంగా, ఈసీ పేరుతో 16.10 లక్షలకు పైగా అప్పీళ్లు దాఖలయ్యాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ అప్పీళ్ల గురించి మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు, పశ్చిమ బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి తెలియదని తెలిపారు. అంతేకాదు వారు వీటికి అధికారం ఇవ్వలేదని ఆరోపించారు.

ఈసీ ఐటీ విభాగానికి పరిపాలనా బాధ్యతల కేటాయింపునకు సంబంధించిన జూలై 28 నాటి ఉత్తర్వును కూడా ఈ పిటిషన్ సవాలు చేస్తోంది. బహుళ-సభ్యుల ఈసీలో సీఈసీ 'సమానులలో ప్రథముడు' అని, ఇతర కమిషనర్లపై ఆయనకు ఉన్నతమైన ఓటింగ్ లేదా వీటో అధికారం లేదని వాదించారు. అక్టోబర్ 1, 2025 నుంచి ఈసీ ఓటర్ల జాబితా నిర్వహణ వ్యవస్థలకు సంబంధించిన సర్వర్ లాగ్‌లు, డేటాబేస్‌లు, కమ్యూనికేషన్లు, మెటాడేటాను భద్రపరచాలని ఈ పిటిషన్ కోరింది. ఈ ఆరోపణలపై స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని తెలిపింది.

# బాధితురాలికి రక్షణ కల్పించాలి

**ఢిల్లీ - సూర్య వాస్తవం** : కాక్రోచ్ జనతా పార్టీ సీజేపీ లీడర్లు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, రత్న సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన నిరసన ప్రదర్శనలో తన అనుమతి లేకుండా తన ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేశారని ఆరోపిస్తూ ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో వారిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో హైకోర్టు వారికి నోటీసులు జారీ చేసింది. అలాగే, ఆ మహిళకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు, అభ్యంతరకరమైన లింకులను 24 గంటల్లోపు మెటా నుంచి తొలగించాలని సదరు సంస్థను కూడా హైకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా తనకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆమె చేసిన అభ్యర్థనకూ కోర్టు సానుకూలంగా స్పందించింది. ఆమెకు రక్షణ ఇవ్వాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. రెండు వారాల్లోపు స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని పోలీసులకు హైకోర్టు సూచించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు జస్టిస్ కె.గిరీశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన సమయంలో తన ఫొటోను ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్‌తో మార్ఫింగ్ చేసి దుర్వినియోగం చేశారని సదరు మహిళ గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ ఫొటోను ప్రదర్శనలో భారీ బ్యానర్లపై ప్రదర్శించారని, సోషల్ మీడియాలో ఆ ఇమేజ్ ఉన్న వీడియోను కూడా సర్క్యులేట్ చేశారని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించింది. దీంతో మొదట గుర్తుతెలియని వ్యక్తులపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అప్పుడు సీజేపీ లీడర్ల పేర్లను ప్రస్తావించలేదు.

# ఈ చాన్స్ వదులుకోవద్దు..

**అమరావతి - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌ను ఫార్మాస్యూటికల్ రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా, పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ అహ్మదాబాద్‌లో పర్యటించారు. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ 2026లో భాగంగా, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫార్మా రంగంపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఫార్మా రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా ప్రభుత్వ ప్రత్యేకత" అని మంత్రి స్పష్టం చేశారు. 2030 నాటికి భారత ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్లకు చేరనుండగా, ఈ అభివృద్ధిలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుతం దేశంలోనే మూడో అతిపెద్ద ఔషధ ఎగుమతిదారుగా రాష్ట్రం నిలిచిందని లోకేశ్ వివరించారు. 11.05 బిలియన్ డాలర్ల విలువతో భారత ఫార్మా రంగంలో టాప్-5 రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా ఉందని గణాంకాలతో సహా తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ప్రభుత్వం 2,000 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "విస్తారమైన భూమి, పోర్టుకు సమీపంగా ఉండటం, తక్కువ నిర్వహణ వ్యయాలు, బలమైన ఫార్మా ఎకోసిస్టమ్‌తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పిస్తున్నాం. మొదటి దశ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ అవకాశాన్ని వదులుకోవద్దు.. సద్వినియోగం చేసుకోవాలి" అని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. నక్కపల్లితో పాటు అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో క్లస్టర్ మోడల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. విశాఖపట్నంలోని మెడికల్ టెక్నాలజీ పార్క్ (ఏఎంటీజెడ్), రాష్ట్రంలోని 6 ఆపరేషనల్ పోర్టులు, రాబోయే 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ఫార్మా రంగానికి మరింత ఊతమిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కీలక సమావేశంలో ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడీఎంఏ) జాతీయ అధ్యక్షుడు విరంచి షా, జైడస్ గ్రూప్, క్యాడిలా ఫార్మాస్యూటికల్స్, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ వంటి ప్రముఖ సంస్థల ఛైర్మన్లు, ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు స్వర్ణిమ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ప్రతినిధులు, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు కూడా హాజరయ్యారు.

# ఎన్నికల సంఘంలో విభేదాలపై జగన్ ఆందోళన

**- ప్రస్తుత నియామక చట్టాన్ని సవరించాలని కేంద్రానికి డిమాండ్**
**- ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలన్న జగన్**
**- ఈసీలో కమిషనర్ల అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచన**
**- ఏపీలో గతంలో తమ అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపణ**

**అమరావతి - సూర్య వాస్తవం**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)లో అంతర్గత విభేదాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనం రావడం, దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేగడంపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈసీ పనితీరు, నియామకాల పద్ధతిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం ఉద్దేశించిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్, 2023'ను పునఃసమీక్షించి, సవరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జాతీయ మీడియాలో వచ్చిన కథనాలను జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలు, ఓటర్ల జాబితాల రూపకల్పన, ఈసీఐనెట్ నిర్వహణ వంటి అంశాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న వార్తలు ప్రజల్లో తీవ్రమైన ప్రశ్నలు, సందేహాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే.. ఏయే అంశాలపై అభ్యంతరాలు నమోదయ్యాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులు, పునరుద్ధరణ ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగిందనే దానిపై ప్రజలకు స్పష్టత అవసరమని జగన్ నొక్కిచెప్పారు. ఈ విషయాలపై ప్రజలకు నమ్మకం కలిగించే చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు.

ఈ నేపథ్యంలో, గతంలో తాము కూడా మద్దతు ఇచ్చిన 2023 నాటి ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ భయాలను తొలగించి, సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వమే ముందుకు రావాలని కోరారు. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)లతో కూడిన త్రిసభ్య కమిటీ ద్వారానే ఎన్నికల కమిషనర్లను నియమించే పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. "పరీక్ష రాసే విద్యార్థి, తన ఎగ్జామినర్ ను నియమించుకుంటే, ఆ అధికారి ఎంత నిజాయతీపరుడైనా ఆరోపణలకు ఆస్కారం ఉంటుంది. ఆ స్థానంలో ఒక తటస్థ వ్యక్తి ఉంటేనే మేలు" అని జగన్ ఉదహరించారు. ఈ మార్పు ఎన్నికల సంఘంపై ప్రజల గౌరవాన్ని, విశ్వాసాన్ని కచ్చితంగా పునరుద్ధరిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఎదుర్కొన్న అనుభవాలను కూడా జగన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఏపీలో ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో అధికార పార్టీ తన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, అనేక సందర్భాల్లో తమ విజ్ఞప్తులను పట్టించుకోలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలోనూ డివిజన్ల పునర్విభజన తీరుపై ప్రతిపక్షంగా తాము లేవనెత్తిన అభ్యంతరాలను పక్కన పెట్టేశారని అన్నారు. ఇలాంటి చర్యలు ఎన్నికల ప్రక్రియపై ప్రజా విశ్వాసాన్ని బలహీనపరుస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండటమే కాదు, అవి ఉన్నట్టుగా కనిపించాలని, వాటిని కాపాడటమే రాజ్యాంగ సంస్థల ప్రాథమిక విధి అని జగన్ తన పోస్టులో స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## మలుపులు తిరుగుతున్న ఈసీ వ్యవహారం



ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘంలో తీవ్ర కలకలం రేపుతోంది. అర్హులైన ఓటర్ల పేరును జాబితా నుంచి తొలగించడం, అలాగే అధికారిక నిర్ణయాలలో పారదర్శకత లోపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 10 నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలు ఈసీ తీసుకున్న పలు నిర్ణయాలపై దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడటంతో ఈ వివాదం మరింత ముదిరింది. సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు కోర్టు ధిక్కార చర్యల ముప్పు పొంచి ఉంది. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ సందర్భంగా ఎన్నికల సంఘంలో ఇతర కమిషనర్ల అంగీకారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్.. అదే సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్నీ బేఖాతరు చేశారు. తోటి కమిషనర్లు అభ్యంతరాలు చెబుతున్నా. పట్టించుకోకుండా కోర్టు తీర్పుల్ని ఉల్లంఘించిన వ్యవహారంలో సీఈసీ జ్ఞానేష్ పై కోర్టు ధిక్కార చర్యలకు రంగం సిద్ధమవుతోంది సీఈసీ జ్ఞానేష్ కుమార్ గతంలో సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘించడం ద్వారా కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని, ఆయనపై క్రిమినల్ కోర్టు ధిక్కార చర్యల కోసం పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ అటార్నీ జనరల్ వెంకట రమణిని సుప్రీంకోర్టు లాయర్ బ్రజేష్ సింగ్ కోరారు. తాజాగా ఇండియన్ ఎక్స్ ప్రెస్ పరిశోధనాత్మక కథనంలో పేర్కొన్న విధంగా జ్ఞానేష్.. తోటి కమిషనర్ల కంటే ప్రత్యేకంగా భావిస్తూ, ఏకపక్షంగా తీసుకున్న కోర్టు ధిక్కార నిర్ణయాలపై సవిక్ష అవసరమని బ్రజేష్ సింగ్ తెలిపారు.ఓటర్ల తొలగింపును 'అనిధికారికమైనది, చట్టవిరుద్ధమైనది' అని కమిషనర్ సంధు లిఖితపూర్వకంగా పేర్కొనడం ఎన్నికల సంఘం అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది మామలుగా లేదు! ఓటర్ల జాబితా ప్రక్రియ పరిమాణం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. ఎస్ఐఆర్ మడో దశలో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 6.15 కోట్ల మంది ఓటర్లు ముసాయిదా జాబితాల నుంచి మాయమయ్యారు. వీరిలో 4.52 కోట్ల మంది గైర్హాజరైనట్లు, 1.11 కోట్ల మంది మరణించినట్లు, 49.58 లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు వర్గీకరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య 36.08 కోట్ల నుంచి 29.93 కోట్లకు పడిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల జాబితాతో పోలిస్తే ఇది నికరంగా 15.7 శాతం(దాదాపు 5.57 కోట్లు) తగ్గుదలను సూచిస్తోంది. అయితే తొలగించబడిన ప్రతి ఒక్కరూ అనర్హులు కాదని, అభ్యంతరాలు తెలిపి పేర్లను పునరుద్ధరించుకోవడానికి ఈసీ అవకాశం ఇచ్చినప్పటికీ.. పెద్ద ఎత్తున గైర్హాజరుగా వర్గీకరించబడటం అనుమానాలకు తావిస్తోంది. ఈ వివాదం ఇప్పుడు కేవలం ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్యనే కాకుండా, ఓటర్ల మధ్య కూడా కొనసాగుతోంది. వనఇండియా నిర్వహించిన ఓ అభిప్రాయ సేకరణలో ఎస్ఐఆర్ ప్రక్రియపై స్థానికులు తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఎన్నికల సంఘంపై నమ్మకం కోల్పోయామని కొందరు చెప్పగా.. మరికొందరు ఎన్నికల సంఘంపై తమ విశ్వాసం కొనసాగుతోందని, నకిలీ, వేరే చోటికి మారిన లేదా ఇతరత్రా అనర్హమైన పేర్లను తొలగించడానికి ఈ సవరణ అవసరమని తాము నమ్ముతున్నామని తెలిపారు. ఆటోడ్రైవర్ రాజన్న మాట్లాడుతూ.. పాత జాబితాలో ఉండి ప్రతిసారీ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తమ కుటుంబంలోని నలుగురు పేర్లు కొత్త జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ పత్రాలు, ఫోటోలతో ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని.. రెక్కాడితే గానీ డొక్కాడని తమలాంటి వారికి ఈ ప్రక్రియ నరకంగా మారిందని వాపోయారు. అలాగే క్యాబ్ డ్రైవర్ నవీర్, మరో వ్యక్తి శంకర్‌లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నా తమ ఓటు హక్కు రద్దవ్వడంతో ఎన్నికల వ్యవస్థపైనే నమ్మకం పోయిందని ఆందోళన చెందారు అయితే ఈ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థించే వారు కూడా లేకపోలేదు. నకిలీ ఓట్లను, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించడానికి ఇటువంటి సవరణలు అవసరమేనని బీజాపూర్?కు చెందిన శివానంద్ అభిప్రాయపడ్డారు. ప్రియ అనే యువతి మాట్లాడుతూ.. ఈ సవరణ అవసరమే అయినప్పటికీ సరైన పద్ధతిలో జరగాలని, బతికి ఉన్న తమ అమ్మమ్మ పేరును తొలగించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో కొనసాగించడం నిర్వహణ లోపానికి నిదర్శనమని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ.. లక్షలాది మంది ఓటు హక్కు కోల్పోవడం రాబోయే ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని.. నిష్పక్షమైన ఓటింగ్ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం వెంటనే పారదర్శక చర్యలు చేపట్టాలని ఓటర్లు కోరుతున్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ దీప్కే డెడ్ లైన్ పెట్టారు. దేశంలో అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీలో మరో విద్యార్థి నిండు ప్రాణం బలైపోయి, విద్యార్థి లోకం నిరసన వ్యక్తం చేస్తోంది. అయితే ఆ విద్యార్థుల ఉద్యమాన్ని అసలు పట్టించుకోని ఈ జెన్ జీ దీప్కే రాజకీయ వివాదంలోకి మాత్రం పరుగెత్తుకు వచ్చేస్తున్నారు. విద్యాసంస్థల్లో ఒత్తిడి, యువత ఆత్మహత్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు గళమెత్తుతుంటే.. కాక్రోచ్ జనతా పార్టీ మాత్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అది దేశద్రోహి అని.. జ్ఞానేష్ కుమార్ భారత ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారు అంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనను వినిపిస్తూ విడియా ముందుకు వచ్చారు. వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియను కాపాడాలంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, రాబోయే 48 గంటల్లోగా తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలకు దిగుతామని దీప్కే అల్టిమేటం జారీ చేశారు అయితే ఇప్పుడు మళ్లీ.. ఓ కేంద్ర మంత్రిని రాజీనామా చేయించినట్లుగా సీఈసీని రాజీనామా చేయిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

# కూటమి ప్రభుత్వం పైనే... కొండంత ఆశలు...!

- ఏపీఎస్పీ సిబ్బందికి వంద శాతం బదిలీ అవకాశం కల్పించాలి
- జీవో 299ను యథాతథంగా అమలు చేయాలని ఏపీఎస్పీ సిబ్బంది విజ్ఞప్తి
- పదేళ్ల సర్వీసు పూర్తికాగానే సొంత జిల్లాకు పంపాలి
- పద్దెనిమిది, ఇరవై నాలుగు ఏళ్లు గడిచినా ఎదురుచూపులే
- సర్వీసు సీనియారిటీ కోల్పోతున్నామని ఆవేదన
- మంత్రి ఎస్.సవితకు... ఏపీఎస్పీ వినతిపత్రం...!

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ విధులు అత్యంత కఠినంగా, సవాళ్లతో కూడుకున్నవి. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, సాయుధ బందోబస్తు, మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలు, క్లిష్ట పరిస్థితుల్లో శాంతిని నెలకొల్పడం వంటి కీలక బాధ్యతలను ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ సిబ్బంది నిర్వహిస్తారు. ఇవి సాధారణ పోలీసుల కంటే భిన్నంగా సాయుధ బెటాలియన్ల రూపంలో పనిచేస్తాయి. ఏపీ ఎస్పీ పోలీసుల కుటుంబాలకు వెల్ఫేర్స్ లేకపోవడం.....తమ కుటుంబాలతో సమయానికి గడపలేక పోవడం... నెలకుఒకసారి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండటం సరైన సమయంలో తమ కుటుంబాలకు న్యాయం చేయలేక పోవడం ముఖ్యంగా వారి పిల్లలకు చదువు లు ఒకే చోట చదవించుకోలేక పోవటం.... ఆరోగ్య పరంగా కుటుంబ ' సభ్యులకు ఏమీ సమస్యలు వచ్చిన దగ్గర ఉండి చూపించి లేకపోవడం వల్ల ఎందుకంటే నెలకు ఒకసారి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితులు ...



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు. పదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ప్రత్యేక పోలీసు సిబ్బందికి వారి సొంత జిల్లాలోని సాయుధ రిజర్వు విభాగానికి వంద శాతం బదిలీ అవకాశం కల్పించే విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**కుటుంబాలకు దూరంగా విధులు**

ప్రత్యేక పోలీసు సిబ్బంది ఎన్నికల విధులు, ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల విధులు, ఢిల్లీ విధులు, ప్రత్యేక భద్రతా విధులు, గూఢచారి విభాగ విధులు, ప్రముఖుల భద్రత, మతపరమైన ఉత్సవాలు, ప్రజా ఉద్యమాలు, ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ స్వభావం కారణంగా సంవత్సరాల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల చదువులు, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ, కుటుంబ బాధ్యతలను దగ్గరుండి నిర్వహించలేకపోతున్నామని తెలిపారు.

**పాత జీవోను యథాతథంగా అమలు చేయాలి**



పదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ప్రత్యేక పోలీసు సిబ్బందిని వారి సొంత జిల్లాల సాయుధ రిజర్వు విభాగానికి పంపే అవకాశం కల్పిస్తూ 1999లో జారీ చేసిన జీవో నంబరు 299ను యథాతథంగా అమలు చేయాలని కోరుతున్నారు.

అనంతరం బదిలీలపై విధించిన పరిమితుల కారణంగా అనేక మంది సిబ్బంది పద్దెనిమిది, ఇరవై, ఇరవై నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తయినా సొంత జిల్లాకు వెళ్లేందుకు ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు...!**

- ప్రత్యేక పోలీసు సిబ్బంది ప్రభుత్వం ముందు ఈ క్రింది డిమాండ్లను ఉంచారు:
- 1999లో జారీ చేసిన జీవో నంబరు 299ను యథాతథంగా అమలు చేయాలి.
- పదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ప్రత్యేక పోలీసు సిబ్బందికి వంద శాతం సొంత జిల్లా సాయుధ రిజర్వు విభాగానికి బదిలీ అవకాశం కల్పించాలి.
- ప్రస్తుతం బదిలీలపై ఉన్న పరిమితులను పునఃసమీక్షించి, అర్హులైన సిబ్బందికి న్యాయం చేయాలి.
- ఆరు, పన్నెండు, పద్దెనిమిది సంవత్సరాల సర్వీసుకు సంబంధించిన వేతన ప్రోత్సాహకాలను అమలు చేయాలి.
- కన్వర్షన్ అనంతరం ప్రత్యేక పోలీసు విభాగంలో చేసిన గత సర్వీసుకు సీనియారిటీ రక్షణ కల్పించాలి.
- సీనియారిటీ నష్టం కారణంగా పదోన్నతులు, ఇతర ఉద్యోగ ప్రయోజనాల్లో కలుగుతున్న నష్టాన్ని సరిదిద్దాలి.
- పిల్లల విద్య, కుటుంబ సంక్షేమం, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ వంటి మానవతా అంశాలను పరిగణనలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలి.
- మానవతా దృక్పథంతో పరిష్కరించాలి

తమ డిమాండ్లు ప్రత్యేక ప్రయోజనాల కోసం కాదని, కుటుంబాలతో కలిసి జీవించే అవకాశం కల్పించాలన్నదే ప్రధాన అభ్యర్థన అని సిబ్బంది తెలిపారు. 1999లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరుద్ధరించడం ద్వారా వేలాది ప్రత్యేక పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని కోరారు.

ఈ మేరకు బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవితకు సిబ్బంది వినతిపత్రం సమర్పించి, సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కస్తూర్బాల్లో కలకలం

- అర్థరాత్రి గోడ దూకిన విద్యార్థిని.. తీవ్ర గాయాలు
- విద్యార్థిని గోడ దూకే పరిస్థితులు ఎందుకు వచ్చాయి?
- గాయపడిన బాలికను ఆలస్యంగా ఆస్పత్రికి తరలించారన్న విమర్శలు
- విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై అధికారిక ప్రకటన ఏది?
- ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదన్న ఆరోపణలు
- కేజీబీవీల్లో పర్యవేక్షణ తీరుపై ఉన్నతాధికారుల దృష్టి సారించాలి
- సమగ్ర విచారణతో వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్




**అనంతపురం విద్య – సూర్య వాస్తవం :** అనంతపురానికి సమీపంలోని ఆత్మకూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఓ విద్యార్థిని అర్ధరాత్రి గోడ దూకి తీవ్రంగా గాయపడిన ఘటన కలకలం రేపుతోంది. ఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించలేదన్న ఆరోపణలు వినిపిస్తుండటంతో పాఠశాల నిర్వహణ తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సమాచారం మేరకు.. గురువారం అర్ధరాత్రి తర్వాత కేజీబీవీలో చదువుతున్న ఓ విద్యార్థిని హాస్టల్ గోడ ఎక్కి బయటకు దూకినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఆమె కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. విద్యార్థిని కేకలు వేయడంతో సిబ్బంది అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. అనంతరం ఆమెను ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.అయితే ఘటన జరిగిన వెంటనే సంబంధిత విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉన్నతాధికారులకు సమాచారం అందించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం వరకు విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారనే ఆరోపణలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

**ఉన్నతాధికారులకు సమాచారం లేదా?**

కేజీబీవీల రాష్ట్రస్థాయి అధికారి జిల్లా పర్యటనలో ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. అనంతపురంలో జరిగిన సమావేశానికి పాఠశాల ప్రిన్సిపాల్ హాజరైనప్పటికీ, ఘటన గురించి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర శిక్ష అధికారులు, విద్యాశాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఘటనకు దారితీసిన పరిస్థితులేమిటి?**

విద్యార్థిని అర్ధరాత్రి హాస్టల్ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించడానికి కారణాలేమిటన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఆమెకు ఏదైనా సమస్య ఎదురైందా? హాస్టల్‌లో భద్రతా లోపాలున్నాయా? సిబ్బంది పర్యవేక్షణ ఎలా ఉంది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. ప్రస్తుతం విద్యార్థిని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఆమె ఆరోగ్య పరిస్థితి, ఘటనకు దారితీసిన కారణాలు, బాధ్యత వహించాల్సిన వారి విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

**జిల్లా విద్యాశాఖ అధికారుల మౌనంపై ప్రశ్నలు**

అనంతపురానికి సమీపంలోనే ఉన్న కేజీబీవీలో ఇలాంటి ఘటన చోటుచేసుకున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భద్రతకు సంబంధించిన ఘటనలను ఉన్నతాధికారులకు తెలియజేయడంలో ఏదైనా లోపం జరిగిందా? జరిగితే అందుకు బాధ్యులు ఎవరు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.విద్యార్థిని భద్రతకు సంబంధించిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించడంతో పాటు నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది.

# మడకశిర సీఐగా బాధ్యతలు స్వీకరించిన శివరాముడు

**- సీఐకి ఘన స్వాగతం పలికిన పోలీసు సిబ్బంది**



**మడకశిర - సూర్య వాస్తవం :** మడకశిర అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐగా శివరాముడు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టేందుకు స్టేషన్‌కు చేరుకున్న సీఐ శివరాముడికి పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సిబ్బందితో పరిచయం చేసుకుని స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతలు, పోలీసు విధులపై వివరాలు తెలుసుకున్నారు. సీఐ శివరాముడికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించిన అనుభవం ఉంది. మడకశిరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## హిజ్రాల వసూళ్లపై ఆర్యవైశ్య వ్యాపారుల ఫిర్యాదు...

# స్పందించిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్...!

**- బెదిరింపులు, బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక**

**- వ్యాపార పరిస్థితులను అర్థం చేసుకోవాలని హిజ్రాలకు ఆర్యవైశ్యుల విజ్ఞప్తి**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలోని వ్యాపారులను కొందరు హిజ్రాలు తరచూ ఇబ్బందులకు గురిచేస్తూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారంటూ ఆర్యవైశ్య వ్యాపారులు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐ కరుణాకర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, వ్యాపారులపై ఒత్తిడి తెచ్చే వారిని నియంత్రించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యాపార పరిస్థితులు ఆశా జనకంగా లేవని, ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయకుండా తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. వ్యాపారుల స్తోమతకు అనుగుణంగా ఎంత ఇచ్చినా తీసుకుని వెళ్లాలని హిజ్రాలను విజ్ఞప్తి చేశారు. వ్యాపారులు వెల్లడించిన సమస్యలను సీఐ కరుణాకర్ సానుకూలంగా విన్నారు. ఈ విషయంపై సంబంధిత వ్యక్తులతో మాట్లాడి వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బెదిరింపులు, బలవంతపు వసూళ్లకు తావులేదు ఎవరైనా వ్యాపారులను బెదిరించడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం లేదా ఇతర విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కరుణాకర్ హెచ్చరించారు. వ్యాపారులు కూడా సమస్యలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇవ్వడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీఎస్పీ పోలీసుల సేవలు భేష్...!

**- సోమర రామకృష్ణకు స్వాగతం పలికిన ఈసీ మెంబర్ తలారి పెద్దయ్య**

**- శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపిన రామకృష్ణ**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం జంతలూరు సమీపంలోని ఏపీఎస్పీ 14వ బెటాలియన్ మైదానంలో పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ ముగింపు (పాసింగ్ అవుట్) పెరేడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు మండలం టీడీపీ నాయకులు సోమర రామకృష్ణ (ఆర్.కే.) అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్, జిల్లా ప్రెసిడెంట్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ తలారి పెద్దయ్య తదితరులు సోమర రామకృష్ణకు స్వాగతం పలికారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చూపుతున్న క్రమశిక్షణ, అంకితభావం ప్రజలకు భద్రతా భావాన్ని కల్పిస్తోందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖలో చేరి ప్రజా సేవకు సిద్ధమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.




## నాగసముద్రంలో ఒక నెల - ఒక నియోజకవర్గం

# నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహణ..

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు..
- గ్రామంలోని రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- సమస్యలను పరిష్కరించాలనే ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం ఏర్పాటు
- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..





**గుంతకల్ - సూర్య వాస్తవం :** గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో శుక్రవారం "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహించగా, ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. ఇందులో ప్రజల నుంచి 45 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ?రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని ఎంపిక చేసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఇంతకుముందు రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, దీని ద్వారా పెండింగ్‌లో ఉన్న అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని,? తాగునీరు, మౌలిక వసతులు, అభివృద్ధి పనుల సమస్యల్లో ఎలాంటి గొడవలు ఉండవని, అభ్యర్థనలు ఉన్నప్పుడు నిధుల లభ్యతను బట్టి పరిష్కరిస్తామన్నారు. కానీ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులతో పాటు ప్రజల సహకారం కూడా చాలా అవసరం అని, సహకారం లేకపోతే కొన్ని సమస్యలను పరిష్కరించడం సాధ్యపడదని, ?అందుకే ఈ కార్యక్రమాన్ని కార్యాలయాలకే పరిమితం చేయకుండా నేరుగా గ్రామసభ రూపంలో ఇక్కడికే వచ్చి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో నాలుగు వారాల పాటు వరుసగా నాగసముద్రం గ్రామానికి రావడం జరుగుతుందన్నారు. మొదటి, రెండవ వారం అర్జీలు స్వీకరించడం, వాటిని సమగ్రంగా లెక్కించడం జరుగుతుందని, రెండు, మూడో వారం క్షేత్రస్థాయి పరిశీలన అవసరమైన భూములను సర్వేయర్, విఆర్వో, తహశీల్దార్ బృందం నేరుగా వెళ్లి తనిఖీ చేస్తారని, నాలుగో వారం పరిశీలించిన అంశాలపై సరైన నిర్ణయం తీసుకుని, పరిష్కార మార్గాన్ని లేదా సంబంధిత ఆర్డర్‌ను మీకు అందజేస్తామన్నారు. ?సివిల్ వివాదాలు, ఇరువర్గాల మధ్య కోర్టు పరిధిలో ఉన్న అంశాలను మాత్రమే నేరుగా పరిష్కరించలేమని,

మిగిలిన సమస్యలను గ్రామసభ ద్వారా పారదర్శకంగా, అందరి సమక్షంలో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలందరూ తమ వద్ద ఉన్న రెవెన్యూ సమస్యలను మొదటి రెండు వారాల్లోనే అధికారులకు తెలియజేయాలని, అర్జీలు సమర్పించిన వారు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఇచ్చిన అర్జీలపై చేపట్టిన చర్యల వివరాలను 3వ లేదా 4వ వారంలో అధికారు బృందం వివరంగా వెల్లడిస్తుందని, అధికారులు, ప్రజలు కలిసి కట్టుగా కృషి చేసి గ్రామంలోని రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ?రైతాంగానికి మేలు చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వమని ఖచ్చితంగా చెప్పవచ్చన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, అది అన్నదమ్ముల పంపకాలు కావచ్చు, భూమి సరిహద్దు సమస్యలు లేదా ఇతర పొలం సమస్యలు కావచ్చు, ఏ సమస్య ఉన్నా రైతులు కలెక్టరేట్‌కి, ఎమ్మార్వో లేదా ఆర్డీవో కార్యాలయాలకి తిరిగే పనిలేకుండా, ఇబ్బంది పడకూడదనే మంచి ఉద్దేశంతో సీఎం ఆదేశాలు ఇచ్చారని, ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించాలని సూచించడం జరిగిందన్నారు. ?అందులో భాగంగా, దాదాపు 16 వేల ఎకరాల భూమి కలిగిన నాగసముద్రం గ్రామంలో రైతులకు ఉన్న అనేక భూ సమస్యలను పరిష్కరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం నాలుగు వారాల పాటు కొనసాగుతుందని, ఈరోజు, వచ్చేవారం మీ అర్జీల ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, మూడో వారం ఇక్కడే పరిష్కారమయ్యే వాటికి క్లియరెన్స్ ఇస్తారని, ఆ తర్వాత నాలుగో వారానికల్లా పూర్తి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ?రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి నేరుగా వారి ఖాతాల్లోనే ఆర్థిక సాయం అందిస్తున్నారని, రైతులందరూ బాగుండాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. గ్రామానికి, మన ఇంటి వద్దకే అధికారులు వచ్చారని, రైతు సోదరులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జి.ఎన్.ఎస్.రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీపీఓ దేవదాసు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## కడపలో జరిగే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను

# విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సిపిఐ పార్టీ



**గుత్తి -సూర్య వాస్తవం :** గుత్తి,ఆర్ఎం బి గెస్ట్ హౌస్ లో డి. జగదీష్ ఆధ్వర్యంలో విలేకరుల స మావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెల,28,29,30,తేదీల లో కడపలో జరిగే రాష్ట్ర ప్లీనరీ సమావేశా లను విజయ వంతం చేయాలని పి లుపునిచ్చారు,రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులపై రాష్ట్ర ముఖ్య మంత్రి అఖిల పక్ష పార్టీల ప్రతినిధి బృందాన్ని ప్రధాన మంత్రి వద్దకు తీసుకొని నిధులు అడగాలి.అనంత పురం జిల్లా రైతుల సమస్యలపై కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి.ఈ సందర్భంగా సీపీఐ,రా ష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,డి.జగ దీష్,మాట్లాడుతూ,ఈ నెల 28,29, 30,తేదీలలో కడపలో జరిగే రాష్ట్ర ప్లినరీ సమావేశాలను విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు.29 వ తేదీ కడపలో భారీ ప్రదర్శన బహి రంగ సభ జరుగుతుందని ఈ సభ లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యద ర్శి రాజా,సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య,రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుంది.29 30 తారీఖుల్లో జరిగే రాష్ట్ర సమావేశాలు యందు రాష్ట్రంలో నెలకొన్న కరువు సమస్యతో పాటు,జాతీయస్థాయిలో ఎన్నికల కమి షన్ బిజెపి తొత్తు మాదిరి వ్యవహరి స్తున్న దాని గురించి,అన్ని రాష్ట్రాల్లో జరుగుతున్న ఓట్ చోరీ మరియు ఓ టర్ లిస్టు సమగ్ర సవరణ పేరుతో ఇ ప్పటికే 13 కోట్లమంది ప్రజల ఓట్లు తొలగించిన సమస్య గురించి,తది తర ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుంది.దాని పైన కార్యాచర ణ సిద్ధం చేసి ఆందోళన నిర్వహించ డం జరుగుతుంది.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో అనంతపురం జిల్లాలో రై తులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ మే న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చే శారు.కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నే పథ్యంలో రైతులను ఆదుకునేందు కు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన కోరా రు.రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన సహాయ,ఉపశమన చర్యలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం, గుత్తి, గుంతకల్--జాతీయ రహదారి 67 (ఎన్ఎచ్-67) పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డి.జగ దీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రహదారి పనులు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రయాణ సమయం త గ్గడంతో పాటు వ్యాపార,ఆర్థిక కార్య కలాపాలకు కూడా ప్రయోజనం చే కూరుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో,సీపీఐ, నాయకులు,రమేష్ బాబు, రామదాసు, రాజు యాదవ్, నజీర్, వెంకట రాముడు, మధుసూదన్, టియం, బాషా, రామకృష్ణ, బెస్తశివకుమార్, సీపీఐ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య ఎలక్ట్రానిక్ షోరూమ్‌ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి -సూర్య వాస్తవం :**గుత్తి పట్టణం గాంధీ సర్కిల్లో ఉన్న సత్య ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అ తిథిగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూ రు జయరాం ముందుగా ఎమ్మెల్యేకి సత్య ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం వారు ఘన స్వాగతం పలికారు అ నంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్‌లోని వివిధ రకాల ఎలక్ట్రానిక్స్ మరియు గృహోపక రణ ఉత్పత్తులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ?నా ణ్యమైన సేవలు గుత్తి ప్రజలకు నా ణ్యమైన ఎలక్ట్రానిక్ వస్తువులు లే టెస్ట్ మోడల్ స్మార్ట్‌ఫోన్లు స్మార్ట్ టీ వీలు ఏసీలు ఫ్రిజ్‌లు మరియు ఇతర గృహోపకరణాలు ఒకే చోట అందుబాటులోకి రావడం శుభపరి ణా మమని తెలిపారు వ్యాపారాభివృద్ధి, ఉపాధి గుత్తి పట్టణంలో వ్యాపార సంస్థల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యజమా నులకు మరియు సిబ్బందికి శుభా కాంక్షలు తెలియజేశారు ?ఆఫర్లు ఈ జీ ఈఎంఐ వినియోగదారులకు రీజనబుల్ ధరల్లో ఆకర్షణీయమైన డిస్కౌంట్లు, ఈజీ ఈఎంఐ సదుపాయాలతో నాణ్యమైన ఉత్ప త్తులు అందించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్య ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం మ రియు సిబ్బంది. అలాగే గుత్తి పట్ట ణం మరియు మండల కూటమి నా యకులు కార్యకర్తలు అనుబంధం కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**పామిడి -సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలో కోడిగుడ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న తాతయ్య కుమారుడు రాహుల్ గౌడ్(22) అనే యువకుడు శుక్రవారం విద్యుత్ షాక్తో అక్కడికక్కడే మృతి చెందాడు. గృహ నిర్మాణంలో భాగంగా నీటితో కూలింగ్ చేయుచుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యుడు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించడంతో కుటుంబీకులు లబోదిబో అన్నారు.(22)సంవత్సరాలు.రాహుల్ గౌడ్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటీలు పంపిణీ



**బెళుగుప్ప-సూర్య వాస్తవం:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శీనన్నల చొరవతో బెళుగుప్ప మండలంలోని దివ్యాంగులకు 100 శాతం సబ్సిడీపై మూడు చక్రాల స్కూటీలను ఉచితంగా పంపిణీ చేశారు. బెళుగుప్పలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నాయకుడు మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్, స్వర్ణ సచివాలయ సిబ్బంది భార్గవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దివ్యాంగుడు సోము కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు మూడు చక్రాల స్కూటీలను అందజేశారు.జిల్లా అధ్యక్షుడు కాలువపల్లి మాబు మాట్లాడుతూ ఒక్కో స్కూటీ విలువ సుమారు రూ.1.25 లక్షలు ఉంటుందని తెలిపారు. మండలంలోని నలుగురు దివ్యాంగులకు స్కూటీలు మంజూరైనట్లు పేర్కొన్నారు. దివ్యాంగులకుఉపయోగపడేలా ప్రభుత్వంతీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు .స్కూటీల మంజూరుకు చొరవ చూపిన పయ్యావుల సోదరులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, తమకు అందిన సహాయానికి రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. వెంకటాద్రిపల్లిలోనూ టీడీపీనాయకులు ,కార్యకర్తలు, దివ్యాంగులు కలిసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పామిడి ఎస్సీ కాలనీలో ఘనంగా పోషణ ఉత్సవాలు



**పామిడి- సూర్యవాస్తవం:** పామిడి పట్టణంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఉత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ గౌరీ హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ గౌరీ మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో పాటు విద్యాబోధనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు సమయానుకూలంగా ఉదయం గుడ్డు, మధ్యాహ్నం భోజనం అందించడంతో పాటు మధ్యాహ్నం 1:30 గంటలకు నిద్ర, సాయంత్రం 3 గంటలకు పాలు అందిస్తున్నట్లు చెప్పారు.పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత, మంచి అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన అందిస్తూ పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రేమకుమారి, సుశీల, అమ్ములు, లక్ష్మీదేవి, కౌశర్, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు....

**- 6,300 మంది చిన్నారులకు పంపిణీ**

**బెళుగుప్ప-సూర్య వాస్తవం :** నులిపురుగుల నివారణతోనే చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమని వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం బెళుగుప్ప మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు.డాక్టర్ ప్రియాంక, డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను అందించారు. నులిపురుగుల వల్ల ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, రక్తహీనత, ఎదుగుదల లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యాధికారులు తెలిపారు.భోజనం చేసిన అనంతరం వైద్య సిబ్బంది సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు కూడా నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. మండలవ్యాప్తంగా 6,585 మంది చిన్నారులకు మాత్రలు అందించాల్సి ఉండగా, 6,300 మందికి మాత్రలు అందించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె. వెంకటరమణ, ఎంపీహెచ్ఈఓ విజయకుమార్, సీహెచ్ఓ పద్మావతి, పీహెచ్ఎన్ సరోజ, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సరిత, సూపర్వైజర్ నాగమణి, ఏఎన్ఎంలు రాధమ్మ, భాగ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ గోవిందరాజులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి విద్యామందిరంలో హోరెత్తిన వందేమాతరం గీతం

## - వేలాదిమంది విద్యార్థుల నోట మారుమ్రోగిన జాతీయ గీతం

**పామిడి -సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని సరస్వతి విద్యామందిరం పాఠశాలలో దేశవ్యాప్తంగా జరుగుతున్న 150వ. జాతీయ పతాకం ఆవిష్కరణ వైభవంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పారిశ్రామికవేత్త కె.రాంప్రసాద్ అధ్యక్షత వహించగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గురుప్రసాదు పూజ పారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆర్ ఎస్ఎస్ రాష్ట్రకార్యదర్శి మాలపాటి శ్రీనివాసరెడ్డి ఉపన్యాసించారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల ప్రధానాచారి శ్రీనివాసన్ పర్యవేక్షణలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలపాటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం చరిత్రను, ప్రాధాన్యత గూర్చి వివరిస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో దాని ప్రాధాన్యతను ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివరించారు.విద్యాభారతి పిలుపు మేరకు సరస్వతి విద్యా మందిరంలో వందేమాతరం గీతంను సామూహిక గీతాగానం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాలపాటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈరోజు దేశంలో



30 వేల విద్యాపీఠం పాఠశాలలో కలవని, ఉదయం 11 గంటలకు దేశవ్యాప్తంగా ఒకే సమయంలో 30 వేల పాఠశాలలో లక్షలాదిమంది విద్యార్థుల నోట వందేమాతరం గీతం హోరెత్తి మారుమ్రోగి పోవడం జరుగుతున్నదన్నారు. 200 సంవత్సరాలు బ్రిటిష్ వారి పాలనలో మ్రగ్గుతున్న భారతదేశ విముక్తికోసం స్వాతంత్ర పోరాటంలో మన్యం వీరుడు అల్లూరిసీతారామరాజు, భగత్ సింగ్, రాజ్ గురు, శుక్ దేవ్ లను బ్రిటిష్ వారు తుపాకులతో కాల్చి చంపారని వారు ప్రాణాల వదిలేటప్పుడు పంచాక్షత్రం బిగ్గర స్వరంతో వందేమాతరం వందేమాతరం అంటూ ప్రాణాలు వదిలారన్నారు. వందేమాతరం అంటే మాతకు నమస్కారం, అమ్మకు వందనం అని దాని అర్థం అన్నారు. సరిగా 11 గంటలకు వేలాదిమంది పాల్గొన్న విద్యార్థుల చేత వందేమాతరం గీతంను మారుమ్రోగేలా ఆలపింపచేసారు. హావభావాలతో ఆయన ఉపన్యాసం చూపరులకు గగ్గురుపాటు కలిగించింది



ఈకార్యక్రమంలో మాలపాటి శ్రీనివాసరెడ్డి,రాంప్రసాద్, గురుప్రసాద్, జోజోడే కుమార్, ప్రధాన ఆచారి శ్రీనివాసన్, శ్రీనివాసరావు, యం.సునీల్ కుమార్ రెడ్డి,బివి. రత్నమయ్య,చౌదయ్య,నల్లపరెడ్డి,జిల్లా సమితి వి.సి. నరసింహులు,విభాగ కార్యదర్శి, టి.ప్రసాద్, విశ్వనాథ్, అంజినాయక్, రాజశేఖరగౌడ్, రైల్వే పుల్లయ్య, ప్రభుత్వ ఉన్నత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామ్ కుమార్, వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజలు, పెద్ద ఎత్తున వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీ ఘటనపై మహిళా కమిషన్ ఆరా

- ఘటనను ఎందుకు గోప్యంగా ఉంచారంటూ అధికారులను ప్రశ్నించిన చైర్పర్సన్
- బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు
- మహిళా కమిషన్ ఆదేశాలతో రంగంలోకి ఐసీపీఎస్, సఖి అధికారులు



**అనంతపురం విద్య - సూర్య వాస్తవం :** ఆత్మకూరు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఓ బాలిక గోడ దూకి గాయపడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ఆరా తీసినట్లు సమాచారం.గురువారం అర్ధరాత్రి బాలిక హాస్టల్ పై నుంచి దూకడంతో కాలు, చేయికి గాయాలైనట్లు తెలుస్తోంది. అయితే గాయపడిన బాలికను వెంటనే ఆస్పత్రికి తరలించకుండా రాత్రంతా హాస్టల్లోనే ఉంచి, శుక్రవారం ఉదయం ఆలస్యంగా ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన వివరాలను బయటకు రాకుండా ఉంచేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపైనా మహిళా కమిషన్ చైర్పర్సన్ ఆరా తీసినట్లు తెలుస్తోంది.బాలిక అర్ధరాత్రి గోడ ఎందుకు దూకాల్సి వచ్చింది? ఘటన జరిగిన వెంటనే వైద్య చికిత్స ఎందుకు అందించలేదు? విషయం ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదు? అనే అంశాలపై ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. చైర్పర్సన్ ఆదేశాల మేరకు ఐసీపీఎస్ డీసీపీఓ మంజునాథ్, సఖి మేనేజర్ శాంతామణి రంగంలోకి దిగి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. బాలికకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం.ఇంతటి ఘటన జరిగినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించలేదన్న అంశంపైనా మహిళా కమిషన్ చైర్పర్సన్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఘటనపై అధికారుల విచారణ పూర్తయితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# జనసేనలోకి నవీన్ నిశ్చల్...!

**హిందూపురం - సూర్య వాస్తవం :** హిందూపురానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు నవీన్ నిశ్చల్ జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి నవీన్ నిశ్చల్ను పార్టీలోకి ఆహ్వానించారు. హిందూపురం నియోజకవర్గ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా చురుకుగా ఉన్న నవీన్ నిశ్చల్కు స్థానికంగా రాజకీయ అనుభవం ఉంది.

గతంలో హిందూపురం అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరఫున ఆయన పోటీ చేశారు. తాజాగా జనసేన పార్టీలో చేరడంతో హిందూపురం రాజకీయ వర్గాల్లో ఈ పరిణామంపై చర్చ మొదలైంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో సన్నద్ధమవుతున్న సమయంలో నవీన్ నిశ్చల్ వంటి సీనియర్ నాయకుడి చేరిక ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికల కోసం పార్టీ ప్రత్యేకంగా సన్నాహాలు చేస్తున్నట్లు ఇటీవలి పరిణామాలు సూచిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్న నవీన్ నిశ్చల్ ఇకపై హిందూపురంలో జనసేన పార్టీ కార్యక్రమాల్లో కీలకంగా పనిచేయనున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన చేరికతో నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు, నాయకులు-కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై ఆసక్తి నెలకొంది. నవీన్ నిశ్చల్ జనసేనలో చేరికకు సంబంధించిన ఈ పరిణామం హిందూపురం రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. రానున్న రోజుల్లో ఆయనకు పార్టీలో ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనే అంశం కూడా ఆసక్తికరంగా మారింది.



# ఆరోగ్యంవంతమైన బాల్యం-ఆరోగ్యవంతమైన సమాజం

## బలమైన భవిష్యత్తు-కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం..

### -"ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్"



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** ఆరోగ్యం అంతమైన బాల్యం ఆరోగ్యవంతమైన సమాజం బలమైన భవిష్యత్తు కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఆయన శుక్రవారం ధర్మవరంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో నిర్వహించిన నేషనల్ డెవర్మింగ్ డే కార్యక్రమంలో పాల్గొని,విద్యార్థులకు ఆల్బండాజోలు మాత్రలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిరు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,6 నెలల నుంచి 19 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి చిన్నారి ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1.12 కోట్ల మంది పిల్లలకు ఆల్బండాజోలు మాత్రలు అందించేందుకు 1.24 కోట్ల మాత్రలను సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నాం.రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు,పాఠశాలలు,కళాశాలలు,ఐటిఐ లు, పాలిటెక్నిక్‌లలోని అర్హులైన పిల్లలందరికీ ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కల్పిస్తున్నాం. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల్లో పోషకాలు సక్రమంగా అందేలా చేసి,శారీరక ఎదుగుదల, మానసిక వికాసం మరియు రక్తహీనత నివారణకు తోడ్పడటమే లక్ష్యం అని తెలిపారు.అదేవిధంగా రబీస్క్ ద్వారా పిల్లల్లో 4డి'యస్ -డిఫెక్ట్స్ ఏటి బర్త్ , డీజీసెస్,డెవలప్మెంటల్ డిలేస్,డెఫిషన్సీస్ -గుర్తించి, అవసరమైన వారికి డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్స్ ద్వారా చికిత్స అందిస్తున్నాం.పాఠశాల స్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందించే కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయని విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రతతో ముందుకు సాగి, భవిష్యత్తులో తమ లక్ష్యాలను సాధించగలరని సూచించారు.ఆరోగ్యవంతమైన బాల్యం -- ఆరోగ్యవంతమైన సమాజం --బలమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నాం అని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.



## ధర్మవరంలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన "ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్"





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** ధర్మవరంలోని అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్‌లో వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ఆరోగ్య రథాలను ప్రారంభించారు.ప్రజల వద్దకే సమగ్ర వైద్య సేవలను తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూగతంలో 104,చంద్రన్న సంచార చికిత్స,ఫ్యామిలీ డాక్టర్ వంటి సేవలు అందించగా, ఇప్పుడు ఆధునిక సదుపాయాలతో ఆరోగ్య రథాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రతి రథం ద్వారా 41 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు,సాధారణంగా రూ.3,000--రూ 5,000 వరకు ఖర్చయ్యే పరీక్షలను ప్రజలకు ఉచితంగా అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 933 ఆరోగ్య రథాలు,శ్రీ సత్యసాయి జిల్లాలో 71 ఆరోగ్య రథాలు సేవలు అందించనున్నాయి.అని మంత్రి అన్నారు. వైద్య పరీక్షలు అనంతరం 48 గంటల్లో రిపోర్టులు, అవసరమైన వారికి వైద్యుల సూచనలు,ఆసుపత్రి రిఫరల్,ఫాలోఅప్ సేవలు అందించడంతో పాటు,ఈ సేవలను"సంజీవని"డిజిటల్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానం చేయనున్నారు.ఆసుపత్రి సేవలను ప్రజల వద్దకే తీసుకెళ్లి ప్రతి కుటుంబానికి మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం కూటమి ప్రభుత్వం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### - "మంత్రి సత్య కుమార్"



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** విద్యార్థులకు పౌష్టికాహారం నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఆయన శుక్రవారం.ధర్మవరంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న సహబంతి భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్, విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి చదువు,ఆరోగ్యం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.విద్యార్థులకు పౌష్టికాహారం,నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## తల్లి- బిడ్డ ఆరోగ్యానికి పోషకాహారం తప్పనిసరి:"సిడిపిఓ జ్యోతి కిరణ్"

**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** తల్లి- బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండాలంటే పోషక విలువలు కలిగిన పోషకాహారం తప్పనిసరిగా దినసరి ఆహారంలో తీసుకోవాలని సిడిపిఓ,జ్యోతి కిరణ్ సూచించారు.శుక్రవారం పోషణ్ మహా మాసోత్సవాల్లో భాగంగా నేలపట్టు అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సిడిపిఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి మానసిక ఆరోగ్యంతో పాటు,శారీరక ఆరోగ్యం ప్రధానమని అన్నారు.దీనికోసం ప్రతి ఒక్కరు ఆహారానికి సంబంధించిన కొన్ని నియమాలు పాటించాలని, ప్రధానంగా సమ పోషకాలు కలిగిన ఆహారం అవసరమని వెల్లడించారు.చిన్నారుల్లో వయస్సును బట్టి,మానసిక ఎదుగుదలతో పాటు,శారీరక ఎదుగుదలకు వారికే అవసరమైన సమపాళ్లలో ఆహారం అందించి పోషకాహార లోపాలు తలెత్తకుండా తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. చిరుధాన్యాలు,పప్పులు,పలు రకాల కూరగాయలు, ఆకుకూరలను దిన సరి ఆహారంలో తీసుకుంటూ, పండ్లు పాలు ఆహారంగా అందించాలని తెలియజేశారు.అంగన్వాడీ కేంద్రంలో అందించే ప్రతి ఆహార పదార్థాన్ని గర్భవతులు,బాలింతలు భుజించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సిడిపిఓ జ్యోతి కిరణ్,సూపర్వైజర్ అంకమ్మ,ఆ కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు,పిల్ల తల్లులు పాల్గొన్నారు.



# కందాటి శంకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం...

## - శంకర్ రెడ్డి జయంతి రోజున ఆయనను స్మరించుకున్న టిడిపి,జనసేన నేతలు



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** తిరుపతి,మున్సిపల్ చైర్మన్ గా,తుడా చైర్మన్ గా స్వర్గీయ కందాటి శంకర్ రెడ్డి తిరుపతి అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పనబాక లక్ష్మి,టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జేబి శ్రీనివాస్,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్,శాప్ చైర్మన్ అనిమినీ రవి నాయుడు లు కొనియాడారు.శుక్రవారం దివంగత కందాటి శంకర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు శుక్రవారం తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు లోని ఆయన నివాసంలో ఆయన కుటుంబ సభ్యులు కందాటి సురేష్,కందాటి మిథున్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, ఆయన అభిమానులు, సన్నిహితులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో మున్సిపల్ చైర్మన్ గా , తుడా చైర్మన్ గా కందాటి శంకర్ రెడ్డి చేసిన అభివృద్ధి అడుగడుగునా కనిపిస్తోందని తెలిపారు.ఆయన నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల మనిషిగా పేరుగాంచిన మహనీయుడని కొనియాడారు. తిరుపతిలోని ప్రతి వార్డులో ఆయన అభిమానులు,నాయకులు ఉన్నారని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అత్యంత స్నేహితుడిగా, కార్యసాధకుడుగా ప్రతి ఒక్కరికి సాయం చేసే గొప్ప మనస్తత్వం కలిగిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.ఆయన ఆశయాల సాధనకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మ చైర్మన్ మహేష్ కుమార్ యాదవ్,డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం,సురా సుధాకర్ రెడ్డి,టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి,తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ కార్యదర్శి జె డబ్ల్యూ విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామదాసు ముని రామయ్య, సాయి నగర్ మాజీ సర్పంచ్ డివి రమణ,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నాగభూషణం,జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి,ఎం ఆర్ పల్లి రామచంద్ర రెడ్డి, పాతగుంట గిరి అనుచరులు అభిమానులు పాల్గొన్నారు.



## ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఏసీలు, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది అవసరాలను గుర్తించి రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు,ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సంస్కృతి సేవా సమితి సహకారంతో శుక్రవారం, పాలిటెక్నికల్ కళాశాలకు 4 ఏసీలు,మరియు 35 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ,ఇటీవల కళాశాల సందర్శన సందర్భంగా అధ్యాపకులు,సిబ్బంది కంప్యూటర్ ల్యాబ్‌లో ఏసీల అవసరంతో పాటు,విద్యార్థినుల రాకపోకలకు సైకిళ్ల అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా,ఆయన సానుకూలంగా స్పందించి ఈ సదుపాయాలను సమకూర్చారు. కంప్యూటర్ ల్యాబ్‌లో ఏసీల ఏర్పాటుతో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం లో సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశం కలగనుండగా,సైకిళ్ల ద్వారా విద్యార్థినుల రాకపోకలకు మరింత సౌలభ్యం కలగనుంది.

## పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండ...

### - "మంత్రి సత్య కుమార్ యాదవ్"

**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు,ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం,ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నరు,నియోజకవర్గానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు రూ.21,96,570 విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.ఇప్పటివరకు రియింబర్స్?స్మెంట్ కింద1,025,లోకల్ కింద 72 అభ్యర్థనలకు కలిపి1,097 అభ్యర్థనలు క్లియర్ కాగా,మొత్తం రూ.11,14,62,026 మేరకు సహాయం అందించబడింది.ఆపద సమయంలో అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆరోగ్య చికిత్స భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందనిఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.





## 'అతడు' రోజులొచ్చేశాయ్..

# యంగ్ లుక్‌లో మహేశ్.. ఫ్యాన్స్ ఫిదా!



సూపర్ స్టార్ మహేశ్ బాబు తన సరికొత్త లుక్‌తో ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టిస్తున్నారు. కొన్నేళ్లుగా గడ్డంతో రఫ్ లుక్‌లో కనిపించిన ఆయన, తాజాగా పూర్తిగా క్లీన్ షేవ్ చేసి మునుపటి కంటే యంగ్‌గా కనిపించడంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' షూటింగ్‌లో భాగంగా కాశీ షెడ్యూల్ పూర్తి చేసుకున్న మహేశ్, తాజాగా హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రత్యక్షమయ్యారు. ఆయన కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఎయిర్‌పోర్టులో ఎంతో ఉల్లాసంగా కనిపించిన మహేశ్, తనను ఫొటోలు తీస్తున్న కెమెరాలను చూసి నవ్వుతూ తన గడ్డం వైపు చూపిస్తూ 'గడ్డం లేదు' అన్నట్లుగా చిలిపి సైగలు చేశారు. ఈ దృశ్యాలు చూసిన ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 51 ఏళ్ల వయసులో కూడా 24 ఏళ్ల కాలేజీ కుర్రాడిలా వెలిగిపోతున్నారంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. చాలా కాలం తర్వాత మహేశ్‌ను ఇలా క్లీన్ షేవ్‌లో చూడటంతో 'అతడు', 'ఒక్కడు' సినిమాల నాటి లుక్ గుర్తొస్తోందని, ఆ రోజులు మళ్లీ వచ్చేశాయని సంబరపడుతున్నారు. అయితే, మహేశ్‌లో ఈ ఆకస్మిక మార్పు వెనుక బలమైన కారణమే ఉందనే చర్చ సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాజమౌళి సినిమా కోసం మహేశ్ గత రెండేళ్లుగా తన శరీరాకృతిని మార్చుకోవడంతో పాటు గడ్డంతో కూడిన రఫ్ గెటప్‌ను కొనసాగిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన రుద్ర అనే ట్రావెలర్‌గా, శ్రీరాముడిగా విభిన్న కోణాల్లో కనిపిస్తారని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం సినిమాలో దాదాపు 15 నిమిషాల పాటు సాగే ఒక కీలక ఎపిసోడ్‌లో మహేశ్ 24 ఏళ్ల యువకుడిగా కనిపించనున్నారట. ఈ యువకుడి పాత్ర చిత్రీకరణ కోసమే మహేశ్ బాబు క్లీన్ షేవ్ చేసుకున్నారా? లేక కాశీ షెడ్యూల్ ముగియడంతో కాస్త రిలాక్స్ అయ్యేందుకు ఈ లుక్‌లోకి మారారా? అన్నది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. కారణం ఏదైనా మహేశ్ 'ఏజ్‌లెస్ హ్యాండ్‌సమ్' లుక్ అభిమానులకు పండగలా మారింది. ఈ మార్పు వెనుక ఉన్న అసలు రహస్యం తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

## గిదా పద్ధతి రాహుల్?:
## కేసీఆర్ టోన్‌లో ప్రియదర్శి క్రేజీ రిప్లై



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'ది ప్యారడైజ్' చిత్రం మిశ్రమ స్పందనలు అందుకుంటోంది. ఈ సినిమాలో విలక్షణ నటుడు ప్రియదర్శి పోషించిన పూర్తి స్థాయి మాస్ పొలిటికల్ లీడర్ పాత్ర ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా 'ఎమ్మెల్యే శంకరన్న'గా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని గుర్తుచేసేలా ఆయన చూపిన హావభావాలు, గెటప్, బాడీ లాంగ్వేజ్ సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ నేపథ్యంలో ప్రియదర్శి అద్భుత నటనపై తోటి నటుడు రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. ప్రియదర్శిని ఉద్దేశించి 'బాపూ.. ఇచ్చి పడేసినావు' అని రాహుల్ ట్వీట్ చేయగా... దానికి ప్రియదర్శి కేసీఆర్ శైలిలోనే అత్యంత సరదాగా బదులిచ్చారు. కేసీఆర్ గతంలో ఓ సమావేశంలో అన్న ఫేమస్ వ్యాఖ్యలను గుర్తుచేస్తూ "ఏమయ్యా రాహుల్.. గిదా పద్ధతి? గొర్రెపిల్లని కోసి దావత్ ఇయ్యాలే" అంటూ రిప్లై ఇచ్చారు. వీరిద్దరి మధ్య సాగిన ఈ ఫన్నీ సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.



## వెండితెరపై చందమామలాంటి అందం .. కయాదు లోహార్!

వెండితెరపై విరిసిన కలువనే 'కయాదు లోహార్' అనేది కుర్రాళ్లు చెప్పుకునే మాట. తమన్నా తరువాత 'మిల్కీ బ్యూటీ' అనే మాట ఏ హీరోయిన్ విషయంలో వాడొచ్చునా అనే ప్రశ్నకి ఆన్సర్ గా కనిపించే రూపమే కయాదు లోహార్. తమన్నాతో పోటీపడే మేనిఛాయతో ఎంట్రీ ఇచ్చిన ఈ సుందరి, అభిమానులను పెద్ద సంఖ్యలో సంపాదించుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. చక్కని కనుముక్కుతీరుతో పాటు అందుకు తగిన అభినయంతో ఈ బ్యూటీ ఆకట్టుకుంటూ వెలుతోంది. వరుస సినిమాలతో మరింత బిజీ అవుతోంది. సాధారణంగా ఒక భాషలో బిజీ అయిన తరువాతనే హీరోయిన్స్ మరో భాషలోకి ఎంట్రీ ఇస్తుంటారు. అలా కాకుండా వరుసగా వివిధ భాషల్లో అవకాశాలను సంపాదించుకోవడం చాలా తక్కువ మంది హీరోయిన్స్ విషయంలో జరుగుతూ ఉంటుంది. అలాంటి ఒక అరుదైన ఫీట్ కయాదు లోహార్ కూడా సాధ్యం చేసింది. కన్నడ సినిమాతో తన కెరియర్ ను మొదలుపెట్టిన ఈ చందమామ లాంటి అమ్మాయి, తెలుగు .. తమిళ .. మలయాళ .. మరాఠీ భాషలకు పరిచయం కావడానికి ఎక్కువ సమయం తీసుకోకపోవడం విశేషం. తన కెరియర్ ఆరంభంలోనే తెలుగులో శ్రీవిష్ణుతో 'అల్లూరి' .. విష్వక్సేన్ తో 'ఫంకీ' చేసిన 'కయాదు లోహార్'కి ఆ సినిమాలు సరిగ్గా ఆడక పోవడం వలన సరైన గుర్తింపురాలేదు. ఆ తరువాతనే యూత్ లో ఆమె క్రేజ్ పెరుగుతూ వెళ్లింది. ఇప్పుడు తమిళ .. మలయాళ ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీ. ఈ నేపథ్యంలోనే తెలుగులో ఆమె చేసిన మరో సినిమాగా 'ది ప్యారడైజ్' నిన్న థియేటర్లకు వచ్చింది. ఈ సినిమాలో కనిపించినంత సేపు తన అందంతో ఆమె ఆకట్టుకుంది. కాకపోతే ఆమె పాత్రకి సరైన ప్రాధాన్యత లేకపోవడం అభిమానులకు అసంతృప్తిని కలిగించింది. కయాదు గ్లామర్ కి తగిన సరైన ప్రాజెక్టులు .. పాత్రలు పడితే, తెలుగులోను ఆమె బిజీ కావడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. ఆ రోజు త్వరలోనే వస్తుందేమో చూడాలి మరి.



## ములానీ స్పిన్ మాయ.. కుశాగ్ర సెంచరీ..

# ఆసీస్-ఏ పై భారత్-ఏ ఘన విజయం



భారత బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో 200 పరుగులకే కుప్పకూలిన ఆస్ట్రేలియా-ఏ ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి నాలుగు రోజుల మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. పుదుచ్చేరి సీఏపీ-సీకెమ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో 162 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షామ్స్ ములానీ రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు పడగొట్టి, మ్యాచ్ మొత్తంలో 124 పరుగులిచ్చి 7 వికెట్లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 363 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా, చివరి రోజైన శుక్రవారం 55/2 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా-ఏ, భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. తొలి గంటలోనే మీడియం పేసర్ అన్షుల్ కంబోజ్, ఓవర్‌నైట్ బ్యాటర్లు నాథన్ మెక్‌స్వీనీ (35), కెప్టెన్ పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (16)లను ఔట్ చేసి ఆసీస్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఆ తర్వాత పేసర్ తుషార్ దేశ్‌పాండే వరుస బంతుల్లో జోష్ ఫిలిప్, లియామ్ స్కాట్‌లను పెవిలియన్‌కు పంపి పతనాన్ని శాసించాడు. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా-ఏ 185/7 స్కోరుతో కష్టాల్లో పడింది. లంచ్ తర్వాత షామ్స్ ములానీ మిగిలిన వికెట్లను పడగొట్టాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఫెర్గస్ ఓ'నీల్ (47) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివరికి ఆస్ట్రేలియా-ఏ 55.1 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌట్ అయింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యం సాధించిన భారత్-ఏ, తమ రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ దేవదత్ పడిక్కల్ (59) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో రాణించాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (39)తో కలిసి పడిక్కల్ రెండో వికెట్‌కు 68 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.

అయితే, పడిక్కల్ ఔటైన తర్వాత భారత్-ఏ అనూహ్యంగా కుప్పకూలింది. చివరి ఆరు వికెట్లను కేవలం 48 పరుగులకే కోల్పోయి 199 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న కుమార్ కుశాగ్ర (46 నాటౌట్) చివరి వరకు పోరాడాడు. తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీతో భారత్-ఏ భారీ స్కోరుకు పునాది వేసిన కుమార్ కుశాగ్రకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో మ్యాచ్ సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు ఇదే వేదికపై జరగనుంది. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది. సంక్షిప్త **స్కోర్లు:** భారత్-ఏ: 334 - 199, ఆస్ట్రేలియా-ఏ: 171 & 200 (ఫెర్గస్ ఓ'నీల్ 47; తుషార్ దేశ్‌పాండే 3-14, షామ్స్ ములానీ 3-57)



## క్రికెట్‌లో సంచలనం..
## ఆఫ్ఘనిస్థాన్‌కు షాకిచ్చిన నేపాల్

క్రికెట్‌లో నేపాల్ జట్టు సంచలనం సృష్టించింది. కొరోగి స్పోర్ట్స్ పార్క్‌లో జరిగిన ఆసియా క్రీడల గ్రూప్-ఏ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పటిష్ఠమైన ఆఫ్ఘనిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో సమష్టిగా రాణించి ఆఫ్ఘన్ జట్టుకు షాకిచ్చింది. మొదట బౌలర్లు కట్టడి చేయగా, ఆ తర్వాత బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడి జట్టును గెలిపించారు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్‌ను నేపాల్ స్పిన్నర్లు కుశాల్ భుర్టెల్, లలిత్ రాజ్‌బంశీ తమ స్పిన్‌తో కట్టిపడేశారు. వీరి ధాటికి ఆఫ్ఘన్ బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. భుర్టెల్ 4 వికెట్లు పడగొట్టగా, రాజ్‌బంశీ కేవలం 13 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీశాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ స్వేచ్ఛగా ఆడలేకపోయింది. ఫైసల్ షినోజాదా (30), నజీబుల్లా జద్రాన్ (30) మాత్రమే కాస్త పోరాడటంతో ఆఫ్ఘన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 102 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 103 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు భుర్టెల్ (0), ఆసిఫ్ షేక్ (2) త్వరగా ఔటయ్యారు. కుశాల్ మల్లా కూడా రనౌట్ కావడంతో నేపాల్ 6.3 ఓవర్లలో 31 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సుందీప్ జోరా (34), రోహిత్ పౌడెల్ (33 నాటౌట్) బాధ్యతాయుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకొని, స్కోరు బోర్డును నెమ్మదిగా ముందుకు నడిపించారు. కీలక సమయంలో సుందీప్ జోరా రనౌట్ అయినా, కెప్టెన్ దీపేంద్ర సింగ్ ఐరీ (15)తో కలిసి రోహిత్ పౌడెల్ జట్టును విజయానికి చేరువ చేశాడు. పౌడెల్ 16, 17 ఓవర్లలో మూడు ఫోర్లు కొట్టి ఒత్తిడి తగ్గించాడు. విజయానికి ఒక్క పరుగు దూరంలో దీపేంద్ర ఔటైనా, గుల్షన్ ఝా సింగిల్ తీసి లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయంతో నేపాల్ తమ ఖాతా తెరిచింది. గ్రూప్-ఏలో ఆఫ్ఘనిస్థాన్ రెండు మ్యాచ్‌లలో ఒకటి గెలిచి, ఒకటి ఓడినా.. మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. నేపాల్ తన తదుపరి మ్యాచ్‌లో జపాన్‌తో తలపడనుంది. గ్రూప్‌లో టాప్-2 జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

## గురి పెట్టారు.. గోల్డ్ కొట్టారు!

### చివరి వరకు టెన్షన్.. చివరికి గోల్డ్ షాట్!



నాగోయా వేదికగా భారత షూటర్లు మరోసారి సత్తా చాటారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్‌లో సురుచి సింగ్, కమల్‌జీత్ జోడీ అదరగొట్టి స్వర్ణ పతకాన్ని ఖాతాలో వేసుకుంది. ఫైనల్లో 484.6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి భారత్‌కు రెండో గోల్డ్ అందించారు. ఇక పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ టీమ్‌లో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ పాటిల్, నీరజ్ కుమార్ త్రయం 1762 పాయింట్లతో రజతం సాధించింది. చైనా 1766 పాయింట్లతో స్వర్ణం దక్కించుకోగా.. కొరియా కాంస్యంతో నిలిచింది. ఒకవైపు గోల్డ్ షాట్ మరోవైపు సిల్వర్ టార్గెట్.. షూటింగ్ రేంజ్‌లో భారత జెండా మరోసారి రెపరెపలాడింది.

జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన భారత షూటర్లు సురుచి సింగ్, కమల్‌జీత్‌లకు హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ శుక్రవారం అభినందనలు తెలిపారు.

# 27 న వడ్డెర ప్రముఖుల సమాలోచన మహాసభ

**కడప - సూర్య వాస్తవం :** ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 11, గంటలకు నుంచి సాయంత్రం 5, గంటలు వరకు కడప పాత రిమ్స్, బి సి భవనంలో వడ్డెర ప్రముఖుల సమాలోచన మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ డివిజన్ కార్పోరేటర్ ఓర్సు బాల కొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలు ఒక జోన్ గా కడప జోన్ వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేయాలని డిమాండ్ చేస్తూ సమాలోచన సభను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభ వడ్డెర కులం మేధావులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కావున వడ్డెర కులం ఎస్టీ లోకి చేర్చేందుకు కావలసిన సమన హక్కులు పరిస్థితులను గురించి చర్చించి నిర్ణయం తిసుకొని కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేయాలని కావున వడ్డెర కులం మేధావులు, యువత, యువకులు, పాల్గొని ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.



### 7% రిజర్వేషన్ కానీ డిఎస్టీ కులాలకు న్యాయం ఎక్కడ

1968–70 లో సిపారస్సుల కారణంగా బీసీల వర్గీకరణ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు బిసి–ఎ రిజర్వేషన్ ప్రారంభమైనప్పుడు 7% రిజర్వేషన్‌లో 18 కులాలు. తర్వాత అదే 7% రిజర్వేషన్‌లో 25 కులాలు. ఇప్పుడు అదే 7% రిజర్వేషన్‌లో 52 కులాలు. కులాల సంఖ్య పెరుగుతోంది కానీ రిజర్వేషన్ శాతం మాత్రం 7%గానే ఉంటే, ఆ 7%లో అవకాశాల కోసం పోటీ చేసే వారి సంఖ్య పెరగడం సహజమే. అప్పుడు ఒక ప్రశ్న మన ముందుకు వస్తుంది ఈ పరిస్థితిలో అత్యంత వెనుకబడిన డిఎస్టీ కులాలకు నిజంగా ఎంత ప్రయోజనం దక్కుతోంది? ముఖ్యంగా వడ్డెర --- డిఎస్టీ కుల సమాజాల్లో పెద్ద జనాభా కలిగిన కుల సమాజంగా ఉన్నప్పటికీ, మన విద్యా పరిస్థితి ఏమిటి? మన పిల్లలు ఎంతమంది ఉన్నత విద్యకు వెళ్తున్నారు? ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగాల్లోకి వస్తున్నారు? ఎంతమంది ఉన్నత స్థాయి పదవులను చేరుకుం టున్నారు?మన కుటుంబాల్లో ఎంతమందికి స్థిరమైన ఆర్థిక భద్రత ఉంది?రిజర్వేషన్ కాగితంపై ఉండటం ఒక విషయం ఆ రిజర్వేషన్ ప్రయోజనం మన ఇంటి గడప దాటడం మరో విషయం. మనకు రావాల్సిన అవకాశాలు మనకు హక్కులు రావాలి మన కోసం ఏర్పడిన రిజర్వేషన్ కేటగిరీలో కాలక్రమేణా మరిన్ని కులాలు చేరుతుంటే, అదే 7%లో మన పిల్లలు ఇతరులతో పోటీ పడుతుంటే అత్యంత వెనుకబడిన డిఎస్టీ కుటుంబం ఎక్కడ నిలబడుతుంది?ఇది ఇతర కులాలపై ద్వేషం కాదు. ఇది ఎవరి హక్కులను లాక్కోవాలనే డిమాండ్ కాదు.ఇది మన హక్కు మనకు ఎంతవరకు దక్కుతోంది? అనే ఆత్మపరిశీలన చేసుకోవాలి అని తెలిపారు. ఒక్కసారి మన పిల్లల గురించి ఆలోచించండి ఐఐటీ, నీట్ లల్లో ప్రతి సంవత్సరం ఎంతమంది ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు ఎంతమంది గ్రూప్స్, సివిల్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారు ఐతే తల్లిదండ్రులకు ఉన్నత విద్య లేకపోవచ్చు. ఆర్థికంగా బలమైన నేపథ్యం లేకపోవచ్చు.సరైన మార్గదర్శకత్వం లేకపోవచ్చు. అయినా ప్రతి ఒక్కరు చదువుకుని ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కలలు కంటాడు. 7% రిజర్వేషన్ మొదట ఎవరిని దృష్టిలో పెట్టుకుని వచ్చింది, ఇది విద్యలో మన భవిష్యత్తు మన ప్రాతినిధ్య

ఇది మన పిల్లల భవిషత్ జీవితాల మారాలి ఇది మన తరాల భవిష్యత్తు గురించి ఆలోచించడం మంచిదని అన్నారు.

# బాలల రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**- అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు**

**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** పిల్లల రక్షణ, హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చిన్నారులపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా వివిధ అనుబంధ శాఖల అధికారులతో పిల్లల రక్షణ, హక్కుల పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ పిల్లలపై ఎలాంటి హాని జరిగినా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని, ముఖ్యంగా బాలికల రక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అఘాయిత్యాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులు చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పించాలని, పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసేలా సురక్షిత వాతావరణం కల్పించాలని సూచించారు. అధికారులు పాఠశాలలను తనిఖీ చేసే సమయంలో మరుగుదొడ్లు, పరిశుభ్రత, తాగునీరు, ఆటస్థలాలు, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలకు సంబంధించిన సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు.విద్యార్థులు విజయానికి ఓటమిని తొలి మెట్టుగా భావించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనపై దృష్టి పెట్టేలా వారికి అవగాహన కల్పించాలని కమిషన్ సభ్యులు సూచించారు.బాల్యవివాహాల నివారణకు సమష్టి కృషి చేయాలి.బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి విద్యకు దూరం కాకుండా చూడాలి. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కట్టు దిట్టమైన చర్యలు





చేపట్టాలని కమిషన్ సభ్యులు సూచించారు. బాలికలు విద్యపై దృష్టి సారించి, తొందర పాటు నిర్ణయాలతో భవిష్యత్తును ప్రభావితం చేసు కోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల నివారణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని కోరారు. బాల్యవివాహానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక శాఖ అధికారులు బేకరీలు, చెరుకు రసం కేంద్రాలు, ఎలక్ట్రానిక్ దుకాణాలు తదితర ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, బాల కార్మికులను గుర్తించిన వెంటనే వారిని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల హక్కులు, భద్రతపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, యాజ మాన్యాలు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. కేజీబీవీల్లో పెండింగ్‌లో ఉన్న నాడు--నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠశాలల్లో సీసీ కెమెరాలు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పంచా యతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. తక్కువ బరువున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య, పోషకాహార సేవలు అందించాలని, పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై స్కానింగ్ కేంద్రాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో సురక్షితమైన తాగునీరు అందేలా నీటి నాణ్యతను పరీక్షించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో పిల్లల భద్రత, ఆరోగ్యం, ఆహారం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాల బస్సులకు క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల వాహనాల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు పిల్లల భద్రతపై అవగాహన కల్పించాలని ఆర్టీవో అధికారులకు సూచించారు. పిల్లల ఆధార్ వివరాల నమోదు, మార్పుల సమయంలో డేటా ఆపరేటర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, తప్పుల వల్ల పిల్లల విద్య, సంక్షేమ పథకాలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని కమిషన్ సభ్యులు సూచించారు. పిల్లలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని, శాఖల మధ్య సమన్వయంతో సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి, డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, డిపిఓ రాధమ్మ,స్వర్ణ గ్రామ వార్డు జిల్లా అధికారి అమర్నాథ్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారులు, సిడిపిఓలు,పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ మూలపురుషుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సారే రామానాయుడు మాట్లాడుతూ.. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వెనుకడుగు వేయకుండా దేశసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ద్వారా సామాజిక సేవలోకి ప్రవేశించి, జనసంఘ్‌లో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేశారని పేర్కొన్నారు. సిద్ధాంతాలను చెప్పడం మాత్రమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విశ్వసించారని తెలిపారు. ఆర్థిక ప్రగతితో పాటు సామాజిక సమరసత, సాంస్కృతిక ఆత్మవిశ్వాసం, పర్యావరణ పరిరక్షణ, మానవ గౌరవం, స్వావలంబనకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆలోచనలు నేటికీ ప్రాధాన్యత కలిగి ఉన్నాయని అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు బలం, మహిళలకు సాధికారత, కార్మికులకు ఆత్మగౌరవం, పేదలకు భద్రత, అట్టడుగు వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటమే సమగ్ర అభివృద్ధి భావనకు నిజమైన అర్థమని పేర్కొన్నారు.దీన్‌దయాళ్ ఉపాధ్యాయ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆలోచనలు భారత రాజకీయ, సామాజిక చింతనలో శాశ్వతంగా నిలిచిపోయాయని, ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు పోలు అంకిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బూసేటి సుధాకర్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటనకు సభా వేదిక, హెలిప్యాడ్ స్థలాల పరిశీలన



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం :** రాయలసీమ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ లకు శంకుస్థాపన కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబరు 2న అన్నమయ్య జిల్లాకు రానున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లకు సంబంధించిన స్థలాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి శుక్రవారం పరిశీలించారు.ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభ నిర్వహణకు అనువైన ప్రాంతంతో పాటు హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అవసరమైన హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. బీకేపల్లి ప్రాంతం, కళాశాల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ ప్రదేశాలను పరిశీలించి, కార్యక్రమ నిర్వహణకు అనువైన స్థలాలపై అధికారులతో చర్చించారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని సభా వేదిక, హెలిప్యాడ్, భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేకలకుంటలో గాలిమరల నిర్మాణాలు నిలిపివేయాలి




బ్రహ్మంగారిమఠం సూర్య వాస్తవం , సెప్టెంబర్ 25: రేకలకుంట గ్రామ పరిధిలోని కొండ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా చేపడుతున్న గాలిమరల నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, సంబంధిత కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఐ నాయకులు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. గాలిమరల ఏర్పాటుకు భూ, రెవెన్యూ, అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు ఉన్నాయో లేదో అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. కొండల్లో రోడ్ల నిర్మాణం, భారీ యంత్రాల వినియోగం, కొండలను చదును చేయడం, చెట్ల తొలగింపు వంటి పనులు జరుగుతున్నాయా అనే అంశంపై క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని నిర్మాణాలు ఉన్నట్లు తేలితే పనులను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డిపల్లి నారాయణ, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుడిమె సురేష్, సుమంత్ పాల్గొన్నారు.

# రెన్యువల్ కానీ మద్యం షాపులకు అక్టోబర్ 5న లాటరీ వేయబడును



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం:** జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జి. మధుసూధన్ రాయచోటి ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించి ఈ క్రింది విధంగా తెలియచేయడ మైనది.రాయచోటి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెన్యువల్ కాని మద్యం దుకాణాలను అక్టోబర్ 5 వ తేదీన లాటరీ పద్ధతిలో కొత్తవారికి కేటాయిశీచబడును. రెన్యువల్ కాని ఇతర కారణాల వలన మూసివేసిన 7 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ ఇచ్చాము. వీటికి దరఖాస్తులను అక్టోబర్ 01 వ తేదీ రాత్రి 12 గంటల వరకు ఆన్లైన్/ఆఫ్లైన్ పద్ధతి లో స్వీకరిస్తామని వివరిశీచారు. 03 వ తేదీ దరఖాస్తులను పరిశీలన , 5 తేదీ వ కల్లెక్టర్ గారి ఆద్వర్యంలో లాటరీ నిర్వహించి ఎంపికెన వారి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. వివరాల కొరకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ,రాయచోటి షెవశ్రీశ్రీ.అశీ. 9866962286 లేదా ఎక్సైజ్ స్టేషన్ , రాయచోటి లో సంప్రదించగలరు.

**షాప్ ల వివరాలు:**

రాయచోటి మున్సిపాలిటీ–2
రాయచోటి మండలములో–1
చిన్నమండెం–2
వీరబల్లి–1
సుండుపల్లి–1

ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జి.మధుసూధన్ రాయచోటి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్. గురు ప్రసాద్ పాల్గొన్నరు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : M. SULEMAN SAHEB H. No 158/56 UMA NAGAR, ANANTHAPURAM ANDHRA PRADESH - 515001. CELL : : 9885404140

# కూలిన ఇల్లు... కదలని సాయం...!

- ఇల్లు కూలిపోయి ఏడాది.. ఇప్పటికీ అందని సహాయం
- కాలం గడిచినా పేద వృద్ధురాలికి దక్కని ప్రభుత్వ భరోసా
- నిలువ నీడ లేదు.. నేటికీ ప్రభుత్వ సాయం లేదు
- పిజిఆర్ఎస్ గడప తొక్కిన వృద్ధురాలు.. ఇకనైనా ఆదుకోండి



**కోసిగి - సూర్య వాస్తవం :** భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి ఏడాది గడిచినా ప్రభు త్వం నుంచి ఎలాంటి సాయం అందలేదని కోసిగి మండల కేంద్రంలోని సిద్దప్ప పాలెంకు చెందిన నిరుపేద వృద్ధ రాలు మందుల నరసమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఇంటి నంబర్ 7/63లోని తన ఇల్లు పూర్తిగా కూలి పోయిందని, దీంతో నిలువ నీడ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళు ్లగా నివాస ముంటున్న ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయురాలిగా మారానని, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం లేదా గృహ సదుపాయం అందలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వృద్ధురాలు అర్జీ సమర్పించారు. తన పరిస్థితిని అధికారులు పరిశీలించి, ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా తక్షణమే ఇల్లు మంజూరు చేయడంతో పాటు అవసర మైన ఆర్థిక సహాయం అందించి సురక్షితమైన ఆవాసం కల్పించాలని ఆమె కోరారు.

# ఎవరూ లేని అభాగ్యుడికి అన్నీ తానై అండగా స్ఫూర్తి సేవా సమితి



**డోన్ -సూర్య వాస్తవం :** డోన్ రైల్వే స్టేషన్లో తలదాచుకుంటూ జీవించే నిస్సహాయుడైన ఓ యాచక వృద్ధుడి చేతికి తీవ్రమైన గాయమైంది. ఆ గాయంలో పురుగులు పట్టి, భరించలేని నొప్పితో ఆకలితో రోడ్డు పక్కన దీన స్థితిలో పడి ఉన్నాడు. ?ఈ అభాగ్యుడి పరిస్థితిని గమనించిన స్థానిక స్ఫూర్తి సేవా సమితి సభ్యులు వెంటనే చలించిపోయారు. వారు అతడి వద్దకు వెళ్లి, దగ్గరుండి సపర్యలు చేశారు. చేతికి పట్టిన పురుగులను తీసివేసి, గాయాన్ని శుభ్రం చేశారు. ఆ తర్వాత అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లతో మాట్లాడి, అవసరమైన అన్ని రకాల వైద్య చికిత్సలను చేయించారు. అతనికి కొత్త బట్టలు వేసి, ఆహారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మహోన్నత సేవను చూసి స్థానిక ప్రజలు స్ఫూర్తి సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, శివయ్య, ఆటో చిన్న, అంబులెన్సు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

- నాగసముద్రం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్
- విద్యార్థులు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి
- రక్తహీనత నివారణకు నులిపురుగుల నిర్మూలన కీలకం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలను వివిధ ఆరోగ్య సమస్యలు, రక్తహీనత నుంచి కాపాడేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# అంగన్వాడీ చీరలపై మూడు వారాలుగా తేలని పంచాయితీ!

- నాసిరకమంటూ సిబ్బంది వెనక్కి ఇచ్చిన వైనం
- ఐసీడీఎస్ కార్యాలయాల్లో మూలన పడ్డ 20,076 చీరలు
- గుత్తేదారుడు తీసుకెళ్తారా..? నాణ్యత పరీక్షించి పంపిణీ చేస్తారా..?
- ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న అధికారులు



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంగన్వాడీ సిబ్బందికి సరఫరా చేసిన ఏకరూప దుస్తుల (చీరల) వ్యవహారం మూడు వారాలుగా కొలిక్కి రావడం లేదు. నాసిరకంగా ఉన్నాయంటూ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు వాటిని వెనక్కి ఇచ్చేయడంతో ప్రస్తుతం ఆయా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో చీరలు మూలన పడేశారు. వాటిని ఏం చేయాలన్న దానిపై అధికారులకు స్పష్టత లేకుండా పోయింది. గుత్తేదారుడు చీరలను తిరిగి తీసుకెళ్తారా..? లేక నాణ్యతను పరీక్షించి సిబ్బందికి పంపిణీ చేస్తారా..? అన్నది ఇప్పటికీ తేలలేదు. చీరల నాణ్యతను పరీక్షిస్తామని అధికారులు మౌఖికంగా చెప్పినప్పటికీ.. ఇప్పటివరకు నాణ్యత పరిశీలనకు ఎవరూ రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**20,076 చీరల పరిస్థితి ఇదీ..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 5,126 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం కేంద్రాల కార్యకర్తలు, సహాయకులకు ఏటా రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందించాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈ నెల మొదటి వారంలో ఆయా సీడీపీఓ కార్యాలయాలకు మొత్తం 20,076 చీరలు సరఫరా చేసినట్లు సమాచారం. ఒక్కో జతకు రూ.324 చొప్పున కొనుగోలు చేసినట్లు బిల్లులు సమర్పించినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మొత్తం చీరల విలువ సుమారు రూ.32.52 లక్షలు ఉంటుందని అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా కోట్ల రూపాయల విలువైన చీరలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

**నాసిరకమంటూ వెనక్కి..**

సరఫరా చేసిన చీరలు నాణ్యతగా లేవని పలువురు అంగన్వాడీ సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు ఇలాంటి చీరలు వద్దంటూ కొన్ని ప్రాంతాల్లో అందుకున్న వాటిని కూడా తిరిగి అధికారులకు అప్పగించారు. దీంతో అధికారులు చీరలను వెనక్కి తీసుకుని సీడీపీఓ కార్యాలయాల్లో నిల్వ చేశారు. ఈ వ్యవహారంపై ఈ నెల 9న 'నాసిరకం చీరలు.. గుత్తేదారుడికి కాసులు' అనే శీర్షికన వార్త ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై చీరలను కార్యాలయాల్లో భద్రపరిచినట్లు తెలుస్తోంది.

**ఆదేశాల కోసం ఎదురుచూపులు**

చీరల నాణ్యతపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో మూడు వారాలుగా ఈ వ్యవహారం ఎటూ తేలడం లేదు. నాణ్యత పరీక్ష నిర్వహించి అర్హత ఉంటే పంపిణీ చేయాలా.. లేక సరఫరాదారు నుంచి తిరిగి తీసుకోవాలా అన్నదానిపై ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో సిబ్బందికి చీరలు ఇచ్చాం. నాణ్యతపై అభ్యంతరాలు రావడంతో మళ్లీ వెనక్కి తీసుకున్నాం. ప్రస్తుతం వాటిని సీడీపీఓ కార్యాలయాల్లో నిల్వ ఉంచాం. ఏం చేయాలన్న దానిపై ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది" అని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన చీరల నాణ్యతపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. అధికారులు వెంటనే నాణ్యత పరీక్ష నిర్వహించి, వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని అంగన్వాడీ సిబ్బంది కోరుతున్నారు.

# యువత భవితకు భరోసా...

- నైపుణ్యాలతో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలి :ఎంపీ...!
- ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, రోబోటిక్స్‌లో అపార అవకాశాలు
- తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత లక్ష్యాలు సాధించాలి
- యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి
- యువత భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తి భరోసా: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




**అనంతపురం - సూర్య వాస్తవం :** యువతే దేశ భవిష్యత్తని, వారి కలలు, లక్ష్యాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్), శ్రీ బాలాజీ ఫార్మసీ కళాశాలలో నిర్వ హించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర, ప్రభుత్వం అందిస్తున్న విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై ఎంపీ వివ రించారు. యువత అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్య క్రమాలను అమలు చేస్తోందని, ఎంఎస్ఎంఈ రంగం ద్వారా యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటమ్ టెక్నాలజీ, రోబోటిక్స్, సెమీకండక్టర్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు ఈ రంగాలపై ప్రాథమిక అవగాహన పెంచుకోవడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని, వారి ఆశయాలను బాధ్యతగా తీసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడటమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరెందరికో ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. రాష్ట్ర విద్య, ఐటీ, యువత భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిని వివరించారు. ఫార్మసీ విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఫార్మసీ రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని తెలిపారు. పరిశోధన, ఔషధ తయారీ, ప్రయోగశాలలు, ఫార్మా పరిశ్రమలు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని వివరించారు. యువత కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకుని జ్ఞానం, నైపుణ్యం, ఆవిష్కరణలతో ప్రపంచ స్థాయిలో పోటీపడేలా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, పీవీకేకే టెక్నాలజీ ప్రిన్సిపల్ బి.సురేష్, మేనేజ్‌మెంట్ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రదీప్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు

**పామిడి- సూర్య వాస్తవం :** మండల పరిషత్ అద్యక్షులు మరియు యం.పి.టి.సి.ల పదవీ కాలం 23న ముగిసినందున, జిల్లా కలెక్టరు ఆదేశముల మేరకు పామిడి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా శ్రీనివాస రావు, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా షెడ్యూలు తెగల సంక్షేమ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ప్రత్యేక అధికారి శ్రీనివాసరావుకు ఘనంగా స్వాగతం పలికి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అధికారిగా భాధ్యతలు స్వీకరించిన తదుపరి కార్యాలయం సిబ్బందితో వివిధ శాఖల పని తీరు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడ ీవోలు అశ్వర్తనాయుడు, రంగనాయకులు, ఎపిఓ ఆదినారాయణమ్మ,ఈవో శివమూర్తి, ఎఓ హరినాథ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులే కీలకం

- రాష్ట్ర బీసీసంక్షేమ శాఖ మంత్రి సవిత
- కష్టమొచ్చినా, భయం కలిగినా పోలీసుల కోసం చూస్తాం
- ఖాకీ డ్రెస్ ది సేవతో కూడిన ఉద్యోగం
- ఆధునిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణతో నేరాలకు అడ్డుకట్ట
- ఏటా పోలీసు ఉద్యోగాల భర్తీ
- పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం
- ఘనంగా జంతులూరులోని 14వ బెటాలియన్‌లో పాసింగ్ అవుట్ పెరేడ్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, వారి సేవలు సమాజానికి ఆదర్శమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రతి ఏటా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని వెల్లడించారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం, జంతులూరు లోని 14వ బెటాలియన్ నందు ఏపీఎస్పీఎస్ సీటీపీసీ 2025-26 బ్యాచ్ కు చెందిన 187 మంది శిక్షణార్థుల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోలీసు ఉద్యోగం బాధ్యాయుతమైనదన్నారు. పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు రక్షణ రేయింబవళ్లు కృషి చేస్తుంటారన్నారు. పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి విధానం అభినందనీయమన్నారు. ఏ సమాజమైతే ప్రశాంతంగా నిద్రపోతుందో అక్కడ పోలీస్ వ్యవస్థ బలంగా ఉన్నట్లు అర్థమన్నారు. కష్టం వచ్చినా, భయం వచ్చినా, పండగలు వచ్చిన ప్రజలు పోలీసుల కోసం చూస్తారన్నారు. పక్కన పోలీసు ఉంటే ప్రశాంతంగా గుండెల మీద చెయ్యి వేసుకుని కాలం గడుపుతామన్నారు. ఇది పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకమన్నారు. ఖాకీ డ్రెస్ ఉద్యోగం బాధ్యాయుతమైనదని, ఏ ఉద్యోగానికైనా ఒక టైమ్ ఉంటుందని, పోలీసులు మాత్రం ఎప్పుడూ 24 గంటలు ఉద్యోగంలోనే ఉంటారని మంత్రి సవిత కొనియాడారు.

**ఏటా పోలీసు ఉద్యోగాల భర్తీ**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఆ క్యాలెండర్ లో భాగంగా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. తమది ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తోందని మంత్రిసవిత తెలిపారు.

**పోలీసుల సంక్షేమానికి పెద్దపీట**

పోలీసుల సంక్షేమానికి, భద్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2026-27 బడ్జెట్లో రూ.9,165 కోట్ల నిధులను కేటాయించామన్నారు. కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా కవరేజ్ ఇస్తున్నామన్నారు. పోలీసులకు టీఏ,డీఏ మెడికల్ రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. ఈ నెలలోనే రెండు డిఏ లు కూడా చెల్లించామని తెలిపారు. గతంలో శిక్షణా సమయంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు రూ.4,500 ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం రాగానే స్టైఫండ్ ను ఏకంగా రూ.12 వేలకు పెంచామని మంత్రి సవిత తెలిపారు.

**స్మార్ట్ పోలీసులుగా ఎదగండి**

పోలీసు సేవ అనేది అధికారాన్ని ప్రదర్శించే వేదిక కాదని, అది బాధ్యతను నిర్వర్తించే అవకాశమని మంత్రి సవిత తెలిపారు. ప్రతి పౌరుడూ కష్టకాలంలో ఆశ్రయించే సంస్థ పోలీసు శాఖ అని, కొత్తగా విధుల్లోకి చేరుతున్నవారిలో మానవత్వం, నిష్పాక్షికత, నిర్ణయాలలో న్యాయం ప్రతిబింబించాలన్నారు. నేటి ప్రపంచం వేగంగా మారుతోందని, సాధారణ నేరాలతో పాటు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, డిజిటల్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇచ్చిన ఆధునిక శిక్షణను సద్వినియోగంచేసుకుని, స్మార్ట్ పోలీసులుగా ఎదగాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. పోలీసు విధుల్లోకి చేరుతున్న కానిస్టేబుళ్లకు, వారి తల్లిదండ్రులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి, ట్రైనింగ్ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, ట్రైనింగ్ ఆర్ఐలు నాగేంద్ర, రాము, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, అతిథులు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## బాలుడుని తల్లికి అప్పగిం చిన పోలీసులు



**గుత్తి - సూర్య వాస్తవం**

గుత్తి పట్టణం,కర్నూలు రో డ్డు నందు,చెర్లోపల్లి కాలనీ లోనికి పోవు రాస్తాలో రా ము సూపర్ మార్కెట్ పక్క న బాలుడుని వాళ్ళ తల్లికి అప్పగించడమైనది. ఈ బా లుడు నిన్నటి దినము అన గా 23.09.2026 వ తేది, రాత్రి 08.30 గంటలకు గుత్తి పట్టణం, కర్నూలు రోడ్డు నందు,చెర్లోపల్లి కాలనీ లోని కి పోవు రాస్తాలో రాము సూ పర్ మార్కెట్ పక్కన రోడ్డు వద్ద తిరుగుతూ,మానసిక స్థితి సరిగ్గా లేక,అనారోగ్యం తో తిరుగుతూ అక్కడ ఉ న్న ప్రజలకు దొరికినాడు, కావున, బాలుడు ఆచూకి మీ డియా ద్వారా తెలుసుకొని, బాలుడు తల్లి అయినా గు లాం మస్తాన్ బీ, వయసు 42 ఇయర్స్, ఎఫ్/ఓ జి.మ హమ్మద్ రఫీ,డి.నెంబర్ 1/7, పొడదుర్తి విలేజ్,కమలాపు రం,మండలం,కడప డిస్ట్రిక్ట్, అను తల్లి కి బాలుడు యొ క్క ఆధార్ మరియు గ్రామం లో ఉన్న పెద్ద మనుషులు చెప్పిన మేరకు బాలుడిని అప్పగించారు.ఈ విషయం లో సహకరించిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ సమస్యల పరిష్కారంపై అధికారుల ప్రత్యేక దృష్టి

- భూ, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించిన అధికారులు
- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారుల హామీ



**అనంతపురం రెవిన్యూ - సూర్య వాస్తవం :** అనంతపురం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ, ఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్ఓలతో పాటు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, ఎంఆర్పీఎస్ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భూ సంబంధిత అంశాలు, రెవెన్యూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. ఆయా సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో సూచించినట్లు సమాచారం.ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎంఆర్పీఎస్ నాయకులు కోరారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని అధికారులను కోరారు. సమావేశంలో అధికారులు సమస్యలను నమోదు చేసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. సమావేశం ద్వారా ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంఘాల మధ్య సమన్వయం పెంచుకోవాల్సిన అవసరంపై చర్చ జరిగింది.

## పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే...
## ఇంటి నుంచే పౌర సేవలు...!



- ఏపీ పోలీస్ వెబ్‌సైట్ ద్వారా ఇంటి నుంచే పలు సేవలు
- ఫిర్యాదుల నమోదు నుంచి ఎఫ్ఐఆర్ కాపీ డౌన్‌లోడ్ వరకు సదుపాయాలు
- సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పి. జగదీష్ సూచన

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే పలు పోలీస్ పౌర సేవలను ఆన్‌లైన్ ద్వారా పొందే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పి. జగదీష్, తెలిపారు. ఏపీ పోలీస్ అధికారిక వెబ్‌సైట్? ద్వారా ప్రజలు వివిధ సేవలను సులభంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.ప్రత్యేకంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేకుండానే వెబ్‌సైట్ ద్వారా సేవలు పొందవచ్చన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో పిటిషన్లు, ఫిర్యాదుల నమోదు, వాటి స్థితి తెలుసుకోవడం, ఎఫ్ఐఆర్ స్టేటస్ పరిశీలించడం, ఎఫ్ఐఆర్ కాపీని వీక్షించడం లేదా డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా పాస్‌పోర్ట్, ఉద్యోగుల వెరిఫికేషన్, పోగొట్టుకున్న పత్రాలు లేదా వస్తువుల నమోదు, దొంగిలించబడిన/రికవరీ అయిన ఆస్తుల వివరాలు, వాహన దొంగతనం కేసుల సమాచారం, మిస్సింగ్ వ్యక్తుల వివరాల సెర్చ్ వంటి సేవలను కూడా ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు.ఇంటికి పోలీస్ వాచ్ కోసం అభ్యర్థించడం, సమీప పోలీస్ స్టేషన్ వివరాలు తెలుసుకోవడం, వాహనాల ఈ-చలాన్ వివరాలను పరిశీలించడం వంటి సదుపాయాలు కూడా ఉన్నాయని ఎస్పీ తెలిపారు.సమయం, శ్రమను ఆదా చేసుకుంటూ పోలీస్ సేవలను ఇంటి నుంచే పొందాలని, ప్రజలు ఒఒఒ.ఖజూజూశ్రీఅఎవ.స్రశీజ.అఅ? ద్వారా అందుబాటులో ఉన్న పౌర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పి. జగదీష్ సూచించారు.